
# నిజం చెపుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శనివారం | 09-08-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:141 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## మైక్రోసాఫ్ట్‌ను ఓపెన్‌ఏఐ మింగేస్తుంది

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రపంచంలో మరో పెను సంచలనం నమోదైంది. టెక్ దిగ్గజం ఓపెన్‌ఏఐ తన సరికొత్త, అత్యంత శక్తిమంతమైన ఏఐ మోడల్ 'జీపీటీ-5'ను గురువారం ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసింది. ఈ అత్యాధునిక టెక్నాలజీని వినియోగదారులందరికీ ఉచితంగా అందుబాటులోకి తెస్తున్నట్లు ప్రకటించడం టెక్ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది.




### హైదరాబాద్‌లో రికార్డు స్థాయి

# వర్షం..

## జనజీవనం అస్తవ్యస్తం

- హైదరాబాద్‌ను ముంచెత్తిన ఆకస్మిక, భారీ వర్షం
- కుత్బుల్లాపూర్‌లో రికార్డు స్థాయిలో 15 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు
- నగరంలో ఎక్కడికక్కడ నిలిచిన నీరు, స్తంభించిన జనజీవనం
- అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,ఆగస్టు08,(నిజం చెపుతాం) భాగ్యనగరాన్ని గురువారం సాయంత్రం భారీ వర్షం ముంచెత్తింది. ఆకాశానికి చిల్లు పడిందా? అన్నట్లుగా ఏకధాటిగా కురిసిన కుండపోత వానతో నగరం అతలాకుతలమైంది. కేవలం కొన్ని గంటల్లోనే రోడ్లన్నీ జలమయమై నదులను తలపించాయి. దీంతో ట్రాఫిక్ ఎక్కడికక్కడ స్తంభించిపోయి, నగరవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కార్యాలయాల నుంచి ఇళ్లకు వెళ్లే ఉద్యోగులు గంటల తరబడి రోడ్లపైనే చిక్కుకుపోయారు.

### కేసీఆర్‌ని అరెస్ట్

# చేయాల్సిన పనిలేదు

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

- ఎర్రవల్లి ఫామ్‌హౌసే చర్లపల్లి జైలుతో సమానం
- కేసీఆర్‌ను ఓడించడమే ఆయనకు అతిపెద్ద శిక్ష అన్న రేవంత్‌రెడ్డి
- విద్వేష రాజకీయాలు తనకు ఇష్టం ఉండదని స్పష్టీకరణ
- బీహార్ అసెంబ్లీ ఎన్నికలతో పాటే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరుగుతుందన్న సీఎం



హైదరాబాద్,ఆగస్టు08,(నిజం చెపుతాం) తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావును అరెస్ట్ చేసి జైల్లో పెట్టాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎర్రవల్లిలోని ఆయన ఫామ్‌హౌస్‌ను చర్లపల్లి కేంద్ర కారాగారంతో పోల్చారు. కేసీఆర్‌ను జైలుకు పంపుతారా? అని విలేకరులు అడిగిన ప్రశ్నకు రేవంత్‌రెడ్డి ఆ విధంగా స్పందించారు. "జైలులో ఖైదీలను పోలీసులు ఎలా పర్యవేక్షిస్తారో, కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో కూడా అదేవిధంగా పోలీసుల పర్యవేక్షణ ఉంటుంది. జైలులో ఖైదీలను కలవడానికి సందర్శకులు ఎలా వస్తారో, అప్పుడప్పుడు రాజకీయ నాయకులు కూడా ఆయన్ను కలవడానికి ఫామ్‌హౌస్‌కు వెళ్తుంటారు" అని రేవంత్‌రెడ్డి అన్నారు.విద్వేష రాజకీయాలు చేయడం తనకు ఇష్టం లేదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్‌ను ఓడించడమే ఆయనకు అతిపెద్ద శిక్ష అని అన్నారు. "మేము దుప్పటి కప్పుకొని నిద్రపోయినా ప్రజలే మమ్మల్ని అధికారంలోకి తీసుకువస్తారు" అని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఖాళీ అయిన జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక బీహార్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు జరుగుతుందని రేవంత్ జోస్యం చెప్పారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం ఖాళీ కాగానే బీఆర్ఎస్ నాయకులు నైతిక విజయం సాధించామని ప్రకటనలు చేయడంపై రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. బీఆర్ఎస్ నాయకులు నైతిక విజయం గురించి మాట్లాడటం.. నైతికతను ఆత్మహత్య చేసుకునేలా చేస్తుందని ఎద్దేవా చేశారు.

### సిట్ విచారణపై

# నమ్మకం లేదు..

## సీబీఐ చేత దర్యాప్తు చేయించాలి

- ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు హాజరవుతున్న బండి సంజయ్
- తన వద్ద ఉన్న ఆధారాలను అధికారులకు ఇస్తానన్న కేంద్ర మంత్రి
- కీలక ఆధారాలు ఉన్నప్పటికీ ఒక్క అరెస్ట్ కూడా జరగలేదని విమర్శ
- కేంద్ర మంత్రి బండి సంజయ్




హైదరాబాద్,ఆగస్టు08,(నిజం చెపుతాం) తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసు సంచలనం రేపుతోంది. తాజాగా ఈ కేసులో సిట్ నుంచి నోటీసులు అందుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ నేడు విచారణకు హాజరవుతున్నారు. తన ఫోన్లు ట్యాపింగ్ చేసిన వ్యవహారంపై తన వాంగ్మూలాన్ని ఇవ్వనున్నారు. ఈ క్రమంలో ముందుగా ఆయన ఖైరతాబాద్ లోని హనుమాన్ ఆలయానికి వెళ్లి పూజలు నిర్వహించారు. అక్కడినుంచి పాదయాత్రగా ఆయన దిల్ కుషా గెస్ట్ హౌస్ కు బయలుదేరారు.ఈ సందర్భంగా మీడియాతో బండి సంజయ్ మాట్లాడుతూ... విచారణకు రావాలని నెల రోజుల క్రితమే సిట్ కోరిందని తెలిపారు. తన వద్ద ఉన్న సమాచారాన్ని కూడా సిట్ అధికారులకు అందజేస్తానని చెప్పారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తన ఫోన్ నే ఎక్కువ ట్యాప్ చేశారని సంజయ్ తెలిపారు. ఈ విషయంపై గతంలోనే పోలీసులకు తాను ఫిర్యాదు చేశానని చెప్పారు. సిట్ విచారణపై తనకు నమ్మకం లేదని.సీబీఐ చేత దర్యాప్తు చేయించాలని అన్నారు. రేవంత్ ప్రభుత్వం బీఆర్ఎస్ ను కాపాడుతోందని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కీలక ఆధారాలు ఉన్నప్పటికీ... ఇప్పటి వరకు కేసీఆర్ కుటుంబంలో ఒక్కరిని కూడా అరెస్ట్ చేయలేదని చెప్పారు.

### అగ్రరాజ్యాల మధ్య

# కీలక పరిణామం

## త్వరలో పుతిన్, ట్రంప్ భేటీ

- వచ్చే వారంలోనే పుతిన్, ట్రంప్ భేటీకి ముమ్మర యత్నాలు
- సమావేశానికి వేదికగా నిలవనున్న యూఏఈ
- ఈ భేటీ కోసం అమెరికానే ముందుగా ప్రతిపాదించిందని రష్యా వెల్లడి
- ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో భేటీకి ఇంకా సమయం రాలేదన్న పుతిన్



02

### 'ఒక వ్యక్తి, ఒక ఓటు' హక్కుపై దాడి చేస్తే

# ఊరుకోం

## ఈసీకి రాహుల్ గాంధీ వార్నింగ్

- ఈసీపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో ఫైర్
- లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ, ఈసీ కుమ్మక్కై మోసానికి పాల్పడ్డాయని ఆరోపణ
- ఒక్క బెంగళూరులోనే 1.25 లక్షల ఓట్లను దొంగిలించారని సంచలన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ,ఆగస్టు08,(నిజం చెపుతాం) భారత రాజ్యాంగం ప్రసాదించిన 'ఒక వ్యక్తి, ఒక ఓటు' హక్కుపై దాడి చేస్తే, ఎన్నికల కమిషన్ (ఈసీ)పై తాము కూడా దాడి చేస్తామని, కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో భారీగా అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ శుక్రవారం బెంగళూరులోని ఫ్రీడమ్ పార్క్‌లో నిర్వహించిన నిరసన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇది కేవలం తన గొంతు కాదని, యావత్ హిందుస్థాన్ గొంతుక అని స్పష్టం చేశారు.

### పేదల ముఖంలో నవ్వు చూడటమే

# కాంగ్రెస్ లక్ష్యం

## బీఆర్ఎస్ ప్రభుత్వం వేల కోట్ల కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించింది

- హనుమకొండ బాల సముద్రంలో డబుల్ బెడ్ రూం ఇళ్ల పంపిణీ
- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేశాం
- ఏ పార్టీ కార్యకర్త అని కూడా చూడకుండా అబ్ధిదారులను ఎంపిక చేశాం
- గత ప్రభుత్వం రెండు పడక గదులను పార్టీ కార్యకర్తలు, కొందరు ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే ఇచ్చింది
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

02



### పద్మనాభస్వామి ఆలయం బి-నేలమాళిగపై

# ఉత్కంఠ

## పూజారిదే తుది నిర్ణయం

- పద్మనాభస్వామి ఆలయ బి-నెలమాళిగ అంశం మళ్లీ తెరపైకి!
- ఐదేళ్ల విరామం తర్వాత పాలక, సలహా మండళ్ల సమావేశంలో చర్చ
- తుది నిర్ణయం తీసుకునే బాధ్యత ఆలయ తంత్రికే అప్పగింత



02

### గుంటూరులో నకిలీ నోట్ల

# కలకలం

- నకిలీ 500 నోట్లు మారుస్తూ పట్టుబడ్డ గోపిరెడ్డి, జ్యోతి
- బ్యాగ్ తో పరారైన మరో వ్యక్తి
- నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

ఆగస్టు08,(నిజం చెపుతాం) గుంటూరులో దొంగనోట్లు పట్టుబడటం కలకలం రేపుతోంది. వివరాల్లోకి వెళితే... రత్నగిరి కాలనీకి చెందిన గోపిరెడ్డి, జ్యోతి అనే ఇద్దరు వ్యక్తులు నకిలీ 500 నోట్లు మారుస్తూ పట్టుబడ్డారు. వీరు నకిలీ నోట్లను మారుస్తుండగా స్థానికులు గమనించారు.వీరిని నిలదీయగా పొంతన లేని సమాధానాలు చెప్పడంతో, పోలీసులకు సమాచారం అందించారు



### నిండుకుండలా

# హుస్సేన్ సాగర్



- నిన్న రాత్రి హైదరాబాద్ లో భారీ వర్షం
- హుస్సేన్ సాగర్ కు భారీగా వరద
- పూర్తి స్థాయికి చేరిన నీటిమట్టం

హైదరాబాద్,ఆగస్టు08,(నిజం చెపుతాం) నిన్న రాత్రి హైదరాబాద్ లో భారీ వర్షం కురిసిన సంగతి తెలిసిందే. దీంతో నగరం మొత్తం వర్షపు నీరు పోటెత్తింది. ఈ క్రమంలో కూకట్ పల్లి, బేగంపేట్, ఖైరతాబాద్ వైపు నుంచి హుసేన్ సాగర్ కు భారీగా వరద నీరు వచ్చి చేరింది. దీంతో, హుస్సేన్ సాగర్ నిండుకుండలా మారింది. హుస్సేన్ సాగర్ పూర్తి స్థాయి నీటిమట్టం 514 మీటర్లు కాగా... ఈ మధ్యాహ్నం నీటిమట్టం 513.63 మీటర్లకు చేరుకుంది. ప్రస్తుతం సాగర్ కు 1,234 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండగా... ఔట్ ఫ్లో 1,523 క్యూసెక్కులుగా ఉంది.

### షూటింగులు

# నిలిపివేయండి

## టాలీవుడ్‌లో తీవ్రరూపం దాల్చిన వేతనాల వివాదం



తెలుగు సినీ పరిశ్రమలో కార్మికుల వేతనాల పెంపు వివాదం తీవ్రరూపం దాల్చింది. నిర్మాతలు, ఫిల్మ్ ఫెడరేషన్ మధ్య జరిగిన చర్చలు విఫలం కావడంతో కీలక పరిణామం చోటుచేసుకుంది. తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు అన్ని రకాల సినిమా షూటింగ్‌లను తక్షణమే నిలిపివేయాలని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నిర్మాతలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.








# విద్యుత్ షాక్ తో యువ రైతు మృతి



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 8 ( నిజం చెపుతాం) ఉట్కూరు మండలము పగిడిమారి గ్రామం నందు వ్యవసాయ పొలంలో విద్యుత్ షాక్ వల్ల ఒక యువకుడు మృతి చెందడం జరిగినది యువకుని పేరు అస్లాం తండ్రి పేరు ఖాజా హుస్సేన్ తనకున్న పొలంలో స్టార్టర్ డబ్బా దగ్గర విద్యుత్ స్టార్టర్ వైరు సరి చేసే సమయంలో విద్యుత్ షాక్ తగిలి వెంటనే క్రింద పడిపోవడం జరిగినది సంఘటన జరిగిన సమయంలో పక్క పొలంలో ఉన్న వ్యక్తులు చూసి కట్టెతో పక్కకు నెట్టడం వల్ల విద్యుత్ వైరు విడవడం జరిగింది ఆ సమయంలో వర్షం వస్తున్న సందర్భంగా విద్యుత్తు శరీరంలో ప్రవహించి వెంటనే శ్రువ కోల్పోవడం వల్ల చనిపోవడం జరిగింది ఇట్టి విషయాన్ని పొలం పక్కరున్నవారు కుటుంబ సభ్యులకు తెలిపి విద్యుత్ లైన్మెన్ కు సమాచారం ఇవ్వడం జరిగింది వెంటనే నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది ఇట్టి విషయాన్ని గ్రామంలో ఉన్న రైతులు భారతీయ కిసాన్ సంగ్ గ్రామ అధ్యక్షుడు సమాచారం ఇవ్వడం వల్ల విద్యుత్ లైన్ మాన్ మరియు మండల%శీ% విద్యుత్ ఏఈ గారికి పగిడి మారి నందు విద్యుత్ ఘాతం వల్ల ఒక రైతు చనిపోయిన విషయము సమాచారం తెలపడం ఇట్టి విషయము గ్రామ కార్యదర్శికి కూడా సమాచారం గ్రామంలో ప్రజలు సమాచారం అందించడం జరిగినది చనిపోయిన అస్లాంకు భార్య పిల్లలు ఉన్నారు కావున ప్రభుత్వం జరిగిన దుర్ఘటనకు కుటుంబం ని ఆదుకోవాలని గ్రామంలోని ప్రజలందరూ కోరుతున్నారు

# పేదల ముఖంలో నవ్వు చూడటమే కాంగ్రెస్ లక్ష్యం

హైదరాబాద్: హనుమకొండ బాల సముద్రంలో డబుల్ బెడ్ రూం ఇళ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఏడేళ్ల క్రితం నిర్మించిన 592 డబుల్ బెడ్ రూం ఇళ్లను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేశామన్నారు. ఏ పార్టీ కార్యకర్త అని కూడా చూడకుండా అబ్ధిదారులను ఎంపిక చేశామని వివరించారు. పార్టీలకు అతీతంగా పేదవాడైతే చాలు.. ఇళ్లు ఇవ్వాలని అధికారులకు చెప్పామని వెల్లడించారు. పేదల ముఖంలో నవ్వు చూడటమే కాంగ్రెస్ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం రెండు పడక గదులను పార్టీ కార్యకర్తలు, కొందరు ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే ఇచ్చిందని ఆరోపించారు.మొదటి విడతలో 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని చెప్పారు. గత ప్రభుత్వం పదేళ్ల పాటు ఎవరికీ రేషన్ కార్డులు(ఇవ్వలేదన్న మంత్రి పొంగులేటి ఈ ప్రభుత్వం 6.50 లక్షల మందికి రేషన్ కార్డులు ఇచ్చిందని స్పష్టం చేశారు. రేషన్ కార్డులో భార్య పేరు, పిల్లల పేర్లు చేర్చే అవకాశం కూడా ఇవ్వలేదని పేర్కొన్నారు. రైతుభరోసా కింద రైతుల ఖాతాల్లో 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లను జమచేశామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వేల కోట్ల కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించిందన్నారు. రూ. లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అక్రమాలను విచారణ కమిషన్ బయటపెట్టిందని తెలిపారు. బీసీలకు రిజర్వేషన్‌లను పెంచుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చట్టం చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన బిల్లులను కేంద్రంలోని బీజేపీ ఆమోదించలేదని వివరించారు. బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతున్న బీజేపీకి వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

# అగ్రరాజ్యాల మధ్య కీలక పరిణామం..

అంతర్జాతీయ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, అమెరికా దేశాధినేత డొనాల్డ్ ట్రంప్ మధ్య వచ్చే వారంలోనే శిఖరాగ్ర సమావేశం జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ అత్యున్నత స్థాయి భేటీకి యూఏఈ వేదికగా నిలిచే సూచనలున్నాయని స్వయంగా పుతిన్ వెల్లడించడంతో ప్రపంచవ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది.ఈ సమావేశం నిర్వహణకు సంబంధించి ఇరు దేశాల మధ్య చర్చలు వేగవంతమైనట్లు రష్యా అధ్యక్షుడి సహాయకుడు యూరీ ఉషకోవ్ ధ్రువీకరించారు. ఈ ఉన్నత స్థాయి చర్చల కోసం అమెరికా వైపు నుంచే ముందుగా చొరవ చూపారని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల ట్రంప్ ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్‌కాఫ్ మాస్కోలో పుతిన్‌తో జరిపిన మూడు గంటల సమావేశం తర్వాత ఈ పరిణామాలు వేగవంతమయ్యాయి.ఈ భేటీని నిర్వహించేందుకు తమకు చాలా మిత్ర దేశాలు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నాయని పుతిన్ తెలిపారు. వారిలో యూఏఈ విదేశాంగ మంత్రి షేక్ అబ్దుల్లా బిన్ జాయెద్ అల్ నహ్యాన్ ఒకరని ఆయన పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, పుతిన్, ట్రంప్‌తో పాటు ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీతో త్రైపాక్షిక సమావేశం జరపాలని ట్రంప్ యోచిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే, జెలెన్‌స్కీతో సమావేశానికి అవసరమైన పరిస్థితులు ఇంకా ఏర్పడలేదని పుతిన్ స్పష్టం చేశారు.మరోవైపు, ఈ సమావేశం ద్వారా రష్యా-అమెరికా సంబంధాలు తిరిగి గాడిన పడతాయని రష్యన్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ అధిపతి కిరిల్ దిమిత్రియేవ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్కిటిక్ ప్రాజెక్టులు, అరుదైన భూ లోహాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి రంగాల్లో అమెరికా పెట్టుబడిదారులతో కలిసి పనిచేసేందుకు విస్తృత అవకాశాలు ఉన్నాయని ఆయన వివరించారు. ఈ భేటీ జరిగితే, ఇరు దేశాల మధ్య ఆర్థిక, వాణిజ్య సంబంధాలకు కొత్త ఊపు వస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# పద్మనాభస్వామి ఆలయం బి-నేలమాళిగపై ఉత్కంఠ..

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన కేరళలోని శ్రీ పద్మనాభస్వామి ఆలయంలో అత్యంత రహస్యమైన 'బి-నేలమాళిగ' తెరిచే అంశం మరోసారి తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దాదాపు ఐదేళ్ల విరామం తర్వాత తెరపైకి వచ్చిన ఈ వివాదంపై తుది నిర్ణయం తీసుకునే కీలక బాధ్యతను ఆలయ తంత్రికే (ప్రధాన పూజారి) అప్పగించారు. దీంతో ఈ మిస్టరీ వీడుతుందా లేదా అనే ఉత్కంఠ మళ్లీ మొదలైంది.గురువారం తిరువనంతపురంలో ఆలయ పాలక మండలి, సలహా మండలి సంయుక్త సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి బి-నెలమాళిగ అంశాన్ని ప్రస్తావించారు. 2020లో సుప్రీంకోర్టు దీనిపై నిర్ణయం తీసుకునే అధికారాన్ని కమిటీల విచక్షణకే వదిలేసినా, ఇప్పటివరకు ఎలాంటి ముందడుగు పడలేదని ఆయన గుర్తుచేశారు. అయితే, ఈ కీలక సమావేశానికి ఆలయ తంత్రి గైర్హాజరయ్యారు. ఈ నేపథ్యంలో, కమిటీలు ఈ సున్నితమైన విషయంపై తుది నిర్ణయాన్ని తంత్రికే వదిలేశాయి. భవిష్యత్తులో ఆయన తన నిర్ణయాన్ని తెలియజేయాల్సి ఉంటుంది.శ్రీ పద్మనాభస్వామి ఆలయంలో మొత్తం ఆరు నేలమాళిగలు ఉండగా, వాటిలో అపారమైన బంగారం, వజ్రాలు, అమూల్యమైన కళాఖండాలు ఉన్నట్లు ప్రచారంలో ఉంది. ఇప్పటికే ఐదు నేలమాళిగలను తెరిచారు. కానీ, ఆధ్యాత్మిక కారణాలు, నిర్మాణపరమైన ఆందోళనల కారణంగా బి-నేలమాళిగను మాత్రం ఇప్పటివరకు తెరవలేదు. దీని చుట్టూ అనేక రహస్యాలు, పురాణగాథలు ప్రచారంలో ఉన్నాయి.గతంలో సుప్రీంకోర్టు నియమించిన మాజీ కాగ్ వినోద్ రాయ్ తన నివేదికలో బి-నేలమాళిగను ఇదివరకే రెండుసార్లు తెరిచారని పేర్కొన్నట్లు వచ్చిన వార్తలు పెనుదుమారం రేపాయి. అయితే, ఒకప్పుడు ఆలయ నిర్వాహకులుగా ఉన్న ట్రావెన్‌కోర్ రాజకుటుంబం ఈ వాదనను తీవ్రంగా ఖండించింది.

# టిఆర్ఎస్ పార్టీలో ఉండడం వలన ఇందిరమ్మ ఇల్లు ఇస్తలేరు



కోటగిరి ఆగస్టు 8 (నిజం చెపుతాం) పోతంగల్ తాను టిఆర్ఎస్ పార్టీలో ఉండడం వలన తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయలేదని పోతంగల్ మండలం కొడిచర్ల గ్రామం చెందిన బేగరీ రాజు తన గోడును మీడియాకు విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తాను కెసిఆర్ సారు అభిమాని అని అదేవిధంగా పోచారం సారు అభిమానిని తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ అంటే ఏనలేని అభిమానమని తెలిపారు. బతుకుదెరువు కోసం టిఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు కెసిఆర్ సారు పోచారం సారు తనకు దళిత బంధు మంజూరు చేయడం తన వరంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఎమ్మెల్యే పోచారం సారు కాంగ్రెస్ పార్టీ లోకి చేరినప్పుడు తాను చేరలేదని తనకు టిఆర్ఎస్ పార్టీ అంటే, కెసిఆర్ సార్ అంటే చాలా అభిమానం కాబట్టి తాను మారలేదని అన్నారు. తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిందని ప్రస్తుతం తనకు ఉండడానికి ఇల్లు లేదని అయితే కాంగ్రెస్ పార్టీకి చెందినవారు అయితే కాంగ్రెస్ పార్టీకి చెందినవారు తాను టిఆర్ఎస్ పార్టీ పార్టీలో ఉన్నానంటూ చిన్నచూపు చూస్తూ మంజూరైన ఇందిరమ్మ ఇల్లును ఇవ్వకుండా తనపై వివక్ష చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తనకు న్యాయం చేయాలని కోరడం జరిగింది.

# కురుమ యువజన సంఘం అధ్యక్షులుగా జైపాల్ ఏకగ్రీవ ఎన్నిక

సంగా రెడ్డి. నారాయణఖేడ్.నియోజకవర్గ ప్రతి నిధి ఆగస్టు 8(నిజం చెపుతాం) నారాయణఖేడ్ మండల కురుమ యువజన సంఘం అధ్యక్షులుగా జి, హుక్రానకు, చెందిన కురుమ జైపాల్, ఏకగ్రీవంగా నియామకం అయినారు బూరగడ్డ పుష్ప నాగేష్, జిల్లా ప్రెసిడెంట్ మల్లన్న, జైపాల్ కి శాలువాతో సన్మానం చేశారు.వారితో పాటు నారాయణఖేడ్ వివిధ మండలాల ప్రెసిడెంట్లు నర్సింలు, మాల్గొండ,నవనత, వెంకట్,మల్లేశ్, కాశి, రాము తదితరులు ఉన్నారు.



# భూములు కోల్పోతున్న రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి!

## - సీఎం రేవంత్ రెడ్డి యిచ్చిన మాటను నిలబెట్టుకోవాలి!




నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 08 ( నిజం చెపుతాం)మక్తల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులకు నారాయణపేట జిల్లా లో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం బహిరంగ సభలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని భూ నిర్వాసితులకు న్యాయమైన పరిహారం ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి చెన్నయ్య డిమాండ్ చేశారునారాయణపేట జిల్లా కేంద్రంలోని తెలంగాణ రైతు సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి చెన్నయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ వెనుకబడిన నారాయణపేట జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాంత జిల్లా వాసిగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత రైతాంగానికి సాగునీటి గోస తీర్చేందుకు చేపట్టిన మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులకు మార్కెట్ ధరకు అనుగుణంగా రైతులతో చర్చించి అన్ని విధాలుగా మేలు చేసేలా న్యాయమైన పరిహారం ఇవ్వాలని కోరారు అధికారులు ప్రభుత్వ అధినేతల రాజకీయ నాయకుల మెప్పుకోసం కాకుండా రైతుల పక్షాన నిలిచి వారికి న్యాయం చేయాలని తెలిపారు ఈ ప్రాంతం సస్యశ్యామలం కావడం కోసం రైతులు తమ భూములను త్యాగం చేస్తుంటే ప్రభుత్వం సరైన పరిహారం ఇవ్వడంలో మొండి వైఖరి ప్రదర్శించడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు రైతులతో బలవంతంగా భూసేకరణ చేపడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు భూ నిర్వాసితులకు న్యాయం చేసే వరకు తెలంగాణ రైతు సంఘం అండగా ఉంటుందని రైతులు ధైర్యంగా ఉండాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేని పక్షంలో రైతాంగాన్ని ఐక్యం చేసి ఉద్యమిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం లినారాయణపేట జిల్లా కార్యవర్గ సభ్యులుగా వెంకటయ్య. హనుమంతు. కురుమూర్తి .రాము. లను తదితరులు పాల్గొన్నారు

# నిరుపేద పిల్లలను గుర్తించి ఆధార్ నమోదుకై కృషి చేద్దాం



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 08 (నిజం చెపుతాం) జాతీయ న్యాయ సేవల అథారిటీ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ, హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం నారాయపేట జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు ఆదేశానుసారం లీగల్ సర్వీసెస్ సంస్థ కార్యదర్శి వింధ్య నాయక్ గురువారం జిల్లా కోర్ట్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశం లో జిల్లా సాథి కమిటీ మెంబెర్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి వింధ్య నాయక్ మాట్లాడుతూ నారాయపేట జిల్లాలో ఉన్న నిరుపేద పిల్లలను గుర్తించి వారికి ఆధార్ నమోదు, న్యాయ సహాయం, సంక్షేమ పథకాలకు అనుసంధానం చేయాలన్నారు. ఏ బిడ్డకూ చట్టపరమైన గుర్తింపు లేదా హక్కులు, అర్హత లేకుండా ఉండకుండా చూసుకోవడం లక్ష్యంగా సర్వే ఫర్ ఆధార్ అండ్ యాక్సెస్ టు ట్రాకింగ్ అండ్ హోలిస్టిక్ ఇంక్లూజన్అనే ప్రచారాన్ని గురించి ఆమె వివరించారు. జిల్లా సాథి కమిటీ మెంబెర్స్ కి దానిలో భాగంగా కమిటీ ఉన్న మెంబెర్స్ కి వారి పని పాత్ర/ ఫ్రేమ్ వర్క్, అనాథ పిల్లల జనన నమోదులను సేకరించడానికి జిల్లా సాథి యూనిట్ తగిన ప్రభుత్వ సంస్థలు/అధికారులు/మునిసిపల్ కార్పొరేషన్/పంచాయత్ రాజ్ సంస్థలు/ఆసుపత్రులు/పాఠశాల/విద్యాసంస్థలు/అనాథ శరణాలయాలు/శిశు సంరక్షణ సంస్థలు మొదలైన వాటికి అభ్యర్థన చేసి నిరుపేద పిల్లలను గుర్తించి ఆధార్ నమోదుకై కృషి చేద్దాం అని అన్నారు. జిల్లా సాథి యూనిట్ ప్రచారం సకాలంలో అమలు చేసే విధంగా నివేదించబడేలా చూసుకోవాలని ఆదేశించారు. నారాయణపేట జిల్లా సాథి యూనిట్ ప్రచారాన్ని విస్తృతం చేయడానికి తగిన పద్ధతులను ఉపయోగించడం ద్వారా ప్రింట్/ఎలక్ట్రానిక్ మరియు సోషల్ మీడియాలో సాథి ప్రచారాన్ని చేపట్టా లన్నారు. ప్రచారం కోసం జిల్లా సాథి యూనిట్, జిల్లా/తాలూకా జాగృతి యూనిట్‌తో సహకరించలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి తిరుపతయ్య, ఆధార్ మౌలిక సదుపాయాలు నమోదు అధికారి అమరేంద్ర కృష్ణ, జిల్లా విద్యాశాఖాధికారి గోవిందరాజులు, జిల్లా వైద్య, ఆరోగ్య ఉపాధికారి శైలజ , జిల్లా మహిళా, శిశు అభివృద్ధి అధికారి జయ, అనాథాశ్రమాలు, పిల్లల సంరక్షణ సంస్థల ప్రతినిధులు శివలీల,శ్వేతా, సీనియర్ అడ్వొకేట్ రఘువీర్,నారాయణ, పారాలీగల్ వాలంటీర్లు జ్యోతి,ఇందిరమ్మ,కృష్ణవేణి పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## - పట్టణంలో ఆకస్మిక పర్యటన చేసిన :: (ఇన్చార్జి) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో,



మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్,ఆగస్టు, 08( నిజం న్యూస్ )శుక్రవారం ఉదయం ఇంచార్జీ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో మహబూబాబాద్ పట్టణంలోని వార్డులను, మార్కెట్, జక్షన్లు ప్రాంతాలలో జరుగుతున్న శానిటేషన్ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు,పట్టణంలో ప్లాస్టిక్ నియంత్రణకు మున్సిపల్ సిబ్బంది, ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ, షెడ్యూల్ ప్రకారం ప్రతీ రోజూ వార్డులు మార్కెట్ జక్షన్లు ప్రాంతాలలో శానిటేషన్ చెయ్యాలని, నీరు నిలువ ఉండే ప్రదేశాలలో ఆయిల్ బాల్స్ వేయాలని, వ్యర్థాలను వెంట వెంటనే తరలించి, తడి చెత్త, పోడి చెత్త ను వేరు చేసి సెగ్రిజేషన్ చేయాలన్నారు ప్రస్తుతం వర్షాలు కురుస్తునందున, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలని ప్రజలు మున్సిపల్ ఆస్తి పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు, పెండింగ్ లో ఉన్న జంక్షన్లు, అంతర్గత రోడ్ల నిర్మాణం, కాలువలు, తదితర అభివృద్ధి పనులను పూర్తి చేయాలని సూచించారు,ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి. రాజేశ్వర్, శానిటరీ ఇన్స్పెక్టర్ సుధాకర్, తదితరులు ఉన్నారు.

# ఇల్లు కాలిపోయిన ఓ నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన జయశంకర్ ఫౌండేషన్

**- చైర్మన్ అయిలి మారుతి**



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఆగస్టు 08: భూపాలపల్లి మండల కేంద్రంలోని నాగారం గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన బెల్లంకొండ రమేష్ మరియు అతని భార్య కూలి పని చేసుకుంటూ ముగ్గురు పిల్లల్ని పోషించుకుంటున్నారు ఇటీవల ప్రమాదశాత్తు కరెంట్ షార్ట్ సర్క్యూట్ తో వారు నివసించే గుడిసె మరియు వారి గుడిసెలోని సామాగ్రి వారి బట్టలు నిత్యాల్సిన సరుకులు, వారు కూలి పనికి పోయి పోగేసుకున్న డబ్బులు, పిల్లల సర్టిఫికెట్లు, మొత్తం కాలిపోయి రోడ్డున పడాల్సి వచ్చింది. విషయం తెలియగానే వెంటనే స్పందించిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి, వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించి వారికి నిత్యంత సరుకులు, వారి పిల్లలకు మరియు వారికి బట్టలు, 25 కిలోల బియ్యం బస్తా అలాగే రూ. 2000 ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. అలాగే వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అంబాల జగదీష్, మిడిదొడ్ల రఘు, రాకేష్, అంబాల శ్రీకాంత్, బెల్లంకొండ శ్రీకాంత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# కావేరమ్మ పేటలో ఘనంగా పండగ సాయన్న జయంతి వేడుకలు



జడ్చర్ల ఆగస్ట్8, (నిజం చెపుతాం) జడ్చర్ల మున్సిపల్ పరిధి కావెరమ్మ పేట ముదిరాజ్ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని పండగ సాయన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది, కార్యక్రమంలో జడ్చర్ల మున్సిపల్ మాజీ చైర్పర్సన్, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహిళ సంఘం అధ్యక్షురాలు, దోరేపల్లి లక్ష్మీ రవీందర్ పాల్గొని పండగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముదిరాజ్ పెద్దలు గుండు గోవర్ధన్ , గౌనెల శంకర్, గుండు చంద్ర మౌళి,గుండు వెంకటయ్య, పిట్టల కుమార్, గుండు చంద్ర శేకర్, నరేష్, కంబు వంశీ, శివ, ఆంజనేయులు, గుండు శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంప్రదాయాలను ప్రజా చైతన్యం కోసం వినియోగించాలి






రామగుండం ఆగస్టు 8, (నిజం న్యూస్) జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅంగన్వాడి టీచర్లకు ప్రత్యేక పోషణ రాఖీలు పంపిణీ.రాఖీ పండుగ వంటి స్థానిక సంప్రదాయాలను ప్రజా చైతన్యం కోసం వినియోగించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్లో జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష కు సంక్షేమ శాఖ లోనే అంగన్వాడీ టీచర్లు మహిళా సిబ్బంది రాఖీలు కట్టారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం పంచినప్పటికీ,గర్భిణీ స్త్రీలు,బాలింతలు, పిల్లలకు అది సరిగ్గా స్వీకరించక పోవడానికి పౌష్టికాహారం యొక్క ప్రాముఖ్యత పై ప్రజలలో అవగాహన లోపం ప్రధాన కారణంగా గమనించామని అన్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖలు ప్రచార కార్యక్రమాలు చేపట్టినప్పటికీ,ప్రజలు ప్రభుత్వ పథకాలను స్వీకరించడం లో నిర్లిప్తత ప్రదర్శిస్తున్నారని, బలహీనంగా ఉన్న పిల్లలు సాధారణ స్థితికి చేరుకోవడానికి అంగన్వాడీల ద్వారా 'బాలామృతం', 'బాలామృతం ప్లస్' వంటి పోషకాహార పొట్లాలను తల్లిదండ్రులకు అందజేసినా,వాటిని పిల్లలకు సరిగ్గా ఇవ్వడం లేదని ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలంని అన్నారు.ఈ సమస్యను అధిగమించేందుకు లిపోషణ బంధం' పేరిట రాఖీ పండగ సందర్భంగా ప్రత్యేక 'పోషణ రాఖీలు' తయారు చేయించి,వాటిని జిల్లాలోని అన్ని అంగన్వాడీ టీచర్లకు పంపిణీ చేశామని, ప్రతి అంగన్వాడీ టీచర్ తమ పరిధిలోని గర్భిణీ స్త్రీలు,బాలింతలు,పిల్లల ఇళ్లకు స్వయంగా వెళ్లి,ఆ ఇంటిలోని పురుషులకు రాఖీ కట్టి,పోషకాహారం యొక్క అవసరాన్ని వివరిస్తారని అన్నారు .అంగన్వాడీలలో అందించే పూర్వ ప్రాథమిక విద్య, ఒకపూట పూర్తి భోజనం,'బేటి బచావో,బేటి పడావో' పథకం కింద బాలికల విద్య,సంక్షేమం గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తారని, వారి పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడీకి పంపాలని కోరతారని, జిల్లాలో దాదాపు 15000 గృహాలకు ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు వెళ్ళి చైతన్యం కల్పిస్తారని కలెక్టర్ తెలిపారు.పోషణ బంధం కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని,జిల్లా సంక్షేమ అధికారి,సిడిపిఓ లను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో..జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్,సంబంధిత అధకారులు తదితరులు పాల్గొన్నారు.

# కాలనీలలో పర్యవేక్షించిన చైర్మన్



జడ్చర్ల ఆగస్టు8, (నిజం చెపుతాం)రాత్రి కురిసిన భారీ వర్షాలకు కొన్ని వార్డులలో ఇళ్లల్లోకి వర్షపు నీరు చేరి ప్రజలను ఇబ్బందులకు గురిచేశాయి. అలాగే మట్టి రోడ్లు కోతకు గురై వాహనాలు వెళ్లడానికి ఇబ్బందిగా మారాయి. విషయం తెలుసుకున్న చైర్ పర్సన్ కోనేటి పుష్పలత వెంటనే స్పందించి తన వెంట వార్డు కౌన్సిలర్లు మరియు కాలనీవాసులను వెంటబెట్టుకుని కోతలకు గురైన రోడ్లను వెంటనే మరమ్మత్తులు చేయాలని అధికారులను ఆదేశించారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ప్రభుత్వం ఊరుకోదు... సలగల రాజశేఖర్ బాబు



బాపట్ల (నిజం చెపుతాం) శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్, టిడిపి బాపట్ల జిల్లా అధ్యక్షులు సలగల రాజశేఖర్ బాబు చెప్పారు. శుక్రవారం బాపట్ల కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కలియుగ వెంకటేశ్వర స్వామి కొలువైన పవిత్ర తిరుమల తిరుపతిలో భూమన కరుణాకర్ రెడ్డి కుటుంబం ఆధ్వర్యంలో వైసీపీ అనుచరుడు దళిత యువకుడిపై చేసిన దాడిని ఖండిస్తున్నామన్నారు. ఈ దాడి కేవలం వ్యక్తిపై జరిగిన దౌర్జన్యం మాత్రమే కాదని దళిత సమాజంపై వైసీపీ నాయకత్వం చూపిస్తున్న దామనకాండ కు నిదర్శనమని చెప్పారు. వైసీపీ నాయకుడు భూమన కరుణాకర్ రెడ్డి కుమారుడు అభినయ రెడ్డి కార్యాలయంలో వైసిపి రౌడీలు దళిత యువకుడిని బంధించి స్పృహ కోల్పోయే విధంగా క్రూరంగా దాడి చేశారని దారుణ ఘటనను వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తూ బాధితులను భయపెడుతున్నారని మండిపడ్డారు. దారుణమైన ఘటన పవిత్రమైన పుణ్యక్షేత్రం తిరుపతిని అపవిత్రం చేయటమే కాకుండా రౌడీయిజంతో సమాజంలో భయాందోళనలో సృష్టించటానికి స్పష్టమైన ఆధారం అన్నారు. రౌడీయిజం చేయటం ప్రెస్ మీట్ లు పెట్టి సుద్దపూస స్టేట్మెంట్లు ఇవ్వడం పవిత్రమైన తిరుమల పవిత్రతను దెబ్బతీసే విధంగా నిత్యం ఘర్షణాలు చేయటం పరిపాటిగా మారిందన్నారు. వైసీపీ పార్టీలో మాస్క్ అడిగిన పాపానికి డాక్టర్ని పొట్టన పెట్టుకున్నారని, ఒక దళితుడిని చంపి డోర్ డెలివరీ చేశారని, ఇంకొకరు గుండు కొట్టించారని ఇలా దళితులను దారుణంగా హింసించిన పార్టీ వైసిపి అని విమర్శించారు. నేడు అధికారంలో లేకపోయినా దళితుల పట్ల అదే తీరు కొనసాగిస్తున్నారని కూటమి ప్రభుత్వంలో ఇటువంటి రౌడీయిజాలకు అవకాశం లేకుండా వారిపై కఠిన చర్యలు తీసుకుంటుందని చెప్పారు. తిరుమల పవిత్రతను కాపాడేందుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని ఈ కిరాతకానికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# బిట్స్‌లో ఘనంగా రక్షా బంధన్ వేడుకలు



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఆగస్టు 08: భూపాలపల్లి జిల్లా కేంద్రలోని బిట్స్ స్కూల్ లో ఘనంగా రాఖీ పండుగను నిర్వహించారు. పాఠశాల బృందం విద్యార్థులకు విద్యార్థినిలచే రక్షా బంధన్ జరిపించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మార్గరీట మాట్లాడుతూ... రాఖీ పండగ అంటే రక్షా బంధన్. ఇది హిందూ మతంలో సోదరుడు %-% సోదరి బంధానికి ప్రతీకగా భావించే పవిత్రమైన పండుగ అని, ప్రతియేటా శ్రావణ మాస శుక్ల పౌర్ణమికి రాఖీ పండుగ జరుపుకుంటారు. ఈ పండుగ సందర్భంగా సోదరీమణులు తమ అన్నల తమ్ముళ్ళ చేతికి రాఖీ కడతారు. ఇది కేవలం ఒక పండగ మాత్రమే కాద ప్రేమ, రక్షణ, బాధ్యత, ఆత్మీయతలకు ప్రతీకగా నిలిచే సాంప్రదాయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జిల్లాల పేర్లు మార్పులో అమర జవాన్ల పేర్లను కూడా పరిగణనలోకి తీసుకోవాలి.... తాండ్ర సాంబశివరావు



బాపట్ల (నిజం చెపుతాం )ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిపాలనా సౌలభ్యం కోసం జిల్లాల పునర్విభజన మరియు జిల్లాలకు పేర్లు కూడా మార్చుటకు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఒక కమిటీని వేసి, నెల రోజులలో పూర్తి చేయాలని ఆదేశాలు ఇవ్వటం సంతోష దాయకం అని మరియు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నిర్ణయాన్ని మాజీ సైనికుల తరపున స్వాగతిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలియ జేశారు. అయితే, జిల్లాలకు పేర్లు ఖరారు చేసే క్రమంలో దేశం కోసం పోరాడుతూ, దేశ రక్షణలో ప్రాణాలు కోల్పోయిన అమర జవాన్ల పేర్లను కూడా పరిగణనలోకి తీసుకోవాలి అని సూచించారు. సైనికులు వివిధ రకాల యుద్ధాలలో కానీ లేక శత్రువులతో కానీ పోరాడుతూ అసువులు బాసిన సమయాలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మరియు ఆయా స్థానిక ప్రజాప్రతినిధులు గౌరవ వందనాలు చేయటం గర్వించదగిన విషయం అని కొనియాడారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమర సైనికుల పేర్లను జిల్లాలకు పెట్టడం వలన దేశానికే ఆదర్శంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిలుస్తుంది అనటంలో ఎలాంటి సందేహమే లేదు అని రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు నొక్కి వక్కాణించారు.అమర జవాన్ల పేర్లు జిల్లాలకు పెట్టడానికి రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలి అని రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అన్ని రాజకీయ పార్టీల నాయకులను విజ్ఞప్తి చేశారు. జిల్లాల పేర్లు మార్పులో అమర వీరుల పేర్లు పరిగణనలోకి తీసుకోవాలి అని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం తరపున గౌరవ ముఖ్యమంత్రి తో పాటు, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీ నారా లోకేష్, జిల్లాల పేర్లు మార్పు కమిటి సభ్యులు మరియు చీఫ్ సెక్రెటరీ లను రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు కోరారు. సమావేశంలో బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు, రాష్ట్ర కమిటి గౌరవ సలహాదారులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు అబ్దుల్ రజాక్ మరియు తాడివాక రుక్మధర రావు మొదలగు వారు పాల్గొన్నారు.

# ప్రతిపక్షంగా కూడా విఫలమైన ఏకైక పార్టీ వైసీపీ పార్టీ ,ప్రజా సమస్యలపై అసెంబ్లీ కూడా రాలేని పార్టీ వైసిపి ....పల్లం సరోజినీ



బాపట్ల( నిజం చెపుతాం) ప్రజా సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడే దమ్ము వైసిపి నాయకులకు ఉందా ,బాబు షూరిటీ మోసం గ్యారెంటీ అనే పేరుతో వైసిపి నాయకులు ఆడుతున్న డ్రామాలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరుని ,ఐదు సంవత్సరాలు రాష్ట్రాన్ని అభివృద్ధి అనేదే లేకుండా చేసిన దుర్మార్గపు పాలన జగన్ ది అని , సంవత్సరానికి ఒకసారి పార్టీ మారే వ్యక్తులు ఎవరో బాపట్ల ప్రజల మొత్తానికి తెలుసు అని ఎవరిని తిరిగి ప్రజలు మరలా ఎన్నుకుంటారే కాలమే నిర్ణయించిద్దని గతంలో తనని విమర్శించిన వారిని పక్కన పెట్టుకొని, మాజీ ఎమ్మెల్యే రఘుపతి చేస్తున్న చీప్ పాలిటిక్స్ హాస్యాస్పదంగా ఉన్నాయని, 10 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఎవరు ఏమి చేసారో అందరికీ తెలుసు అని,ఏదో మభ్యపెట్టి మాటలు చెబుతూ, తమ రాజకీయ మనగడ కోసం వైసిపి నాయకులు చేస్తున్న డ్రామాలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరుఅని, పార్టీలకతీతంగా పనిచేస్తున్న నాయకుల పై బురద జల్లాలి అనుకుంటే ఈసారి ఆ డిపాజిట్లు కూడా రావు, అది గుర్తుపెట్టుకోవాలి వైసిపి నాయకులుఅని, గత ఐదు సంవత్సరాలలో వైసీపీ పాలనలో బాపట్ల అభివృద్ధి కొరకు ఎవరు ఏమి చేశారో ప్రజలు గ్రహించి ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పినా ఇంకా అసత్య ఆరోపణలు చేస్తూ కాలం గడుపుతున్న వైసిపి నాయకులకు తగిన గుణపాఠం ప్రజలే చెబుతారు అని ఒక్కసారి అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని 20 సంవత్సరాలు వెనక్కి తీసుకెళ్లిన వైసీపీ పాలన ప్రజలు కోరడం లేదని అభివృద్ధి సంక్షేమం పరుగులు పెడుతున్న కూటమి ప్రభుత్వ పాలన ప్రజలు ఇష్టపడుతున్నారని బాపట్ల పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ జీవన్ తెలిపారు

# నేరేడుచర్లలో వనభోజనాలకు ముస్తాబైన ఆలయాలు



**- నేరేడు చర్లలో ఈనెల 10న వనభోజనాలు**

నేరేడుచర్ల ఆగస్టు 8 (నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో ఈనెల 10న ఆదివారం వనబోజన కార్యక్రమాన్ని నిర్వహించడానికి గ్రామ పెద్దలు నిర్ణయించారు,పాత నేరేడుచర్ల, కమలానగర్, శివాజీ నగర్, విధ్యానగర్,నేరేడుచర్లపెద్దలు,ప్రముఖులుసమావేశమైమొదటముత్యాలమ్మ బంగారు మైసమ్మ దాలం బాలమ్మ కోట మైసమ్మల తో పాటు బొడ్రాయిల కుప్రత్యేక పూజలు చేసి వనభోజనం కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఏర్పాట్లుచేశారు, ఆయా ఆలయాలను రంగులు వేసి ముస్తాబు చేశారు,మున్సిపాలిటీ పరిధిలోని ప్రజల,వ్యాపారులు, ఉద్యోగుల,కాలేజీ,స్కూలు విద్యార్థుల పాల్గొనాలని సూచించారు

# మున్సిపాలిటీలో తడి చెత్త పొడి చెత్త వేరు చేసే విధానం పై అవగాహన సదస్సు.



నేరేడుచర్ల, ఆగష్టు 8(నిజం చెపుతాం న్యూస్): 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం నిర్వహించుటకు గాను ఆదేశించినారు. అట్టి ఆదేశాలనుసారం 68వ రోజు ప్రొగ్రాం లో భాగంగా తేది: 08.08.2025 శుక్రవారం నాడు పురపాలక సంఘం పరిధిలోని 05వ వార్డులోని నర్సయ్యగూడెం బిసి కాలనీ నందు తడి చెత్త మరియు పొడి చెత్త మీద అవగాహన ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోవడం గురించి అవగాహన కల్పించి, డెంగ్యూ %ఆ% మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రై-డే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. 05వ వార్డులోని నర్సయ్యగూడెం బి.సీ కాలనీ నందు రోడ్డు వెంట వున్న పిచ్చి మొక్కలు తొలగించటం జరిగినది. పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాలు ఏర్పాటు చేయుటకు మరియు స్ట్రీట్ వెండార్స్ లకు సి. ఐ. జీ గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్పి. పి సర్వే నిర్వహించటం జరిగినది. 05వ వార్డులోని నర్సయ్యగూడెం బిసీ కాలనీ నందు నల్లా కనెక్షన్ ఆన్లైన్ కాని ఇండ్లను గుర్తించుటకు మరియు పట్టణ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు గాను స్పెషల్ డ్రైవ్ చేపట్టటం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో కమిషనర్ అశోక్ రెడ్డి , కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్. పి లు, ప్రజా ప్రతినిధులు, సభ్యులు, ప్రజలు హాజరయ్యారు.

# నూతన జై మారుతి బెంగుళూరు బేకరి ప్రారంభోత్సవం

**- దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్**



చింతపల్లి ఆగస్టు 8 నిజం చెపుతాం. మండల పరిధిలోని కుర్మేడ్ ఎక్స్ రోడ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన జై మారుతి బెంగుళూరు బేకరీ ప్రారంభోత్సవానికి వచ్చేసిన దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ బేకరీ ని ఓపెనింగ్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుర్మేడు పరిసర ప్రాంతాల ప్రజలకు నాణ్యత మైన స్వీట్స్ మరియు బేకరీ ఐటమ్స్ అందుబాటులో ప్రజలకు అందించాలని బేకరీ యజమాన్యం సదానంద్ బ్రదర్స్ అందించాలని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపిటిసి ఉప్పు శ్రీశైలం,సర్పంచ్ మాజీ గౌని జంగయ్య, కుర్మేటి బజారు, తాజా మాజీ ఎంపిటిసి కుంభం శ్రీశైలం, బణావత్ లక్ష్మణ్ నాయక్,బాణావత్ చిన్ను మరియు గ్రామ పెద్దలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# మున్సిపాలిటీ అధికారులు ప్లాస్టిక్ వాడకంపై అవగాహన కార్యక్రమం

**- మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్**



హుజూర్ నగర్ ఆగస్టు 8 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ పట్టణంలో ఉన్న స్థానిక భోజన హెూటల్ యజమానులు మరియు టిఫిన్ సెంటర్ల యజమానులకు హుజూర్నగర్ పురపాలక సంఘం నందు కమిషనర్ ఆదేశానుసారం ప్లాస్టిక్ వాడకం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తమ హెూటల్స్ లో చేసే వేడి వేడి ఆహార పదార్థాలు ప్లాస్టిక్ పై వేసి పార్సిల్స్ చేయడం వల్ల , పేపర్ కప్పును ఉపయోగించి వేడివేడి టీని తాగడం వల్ల జరిగే అనర్థాలను వారికి వివరిస్తూ, ఇప్పటి నుండి తమ తమ హెూటల్ లో నందు తప్పనిసరిగా మోదుగాకులు ,తామరాకులు , అరిటాకులు లేదా బయోడిగ్రేడబుల్ కవర్లు మాత్రమే ఉపయోగించాలని లేనియెడల ఇట్టి నిబంధనలు అతిక్రమించిన యెడల పురపాలక సంఘం చట్టం 2019 ప్రకారం చర్యలు గైకొనబడునని ఆదేశించడం జరిగినది.ఇట్టి కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రాజశేఖర్, సానిటరీ జవాన్లు, మున్సిపల్ సిబ్బంది 100 రోజుల కార్యక్రమంలో భాగంగా హుజూర్గర్ పట్టణంలో ఉన్న స్థానిక 18 వ వార్డు నందు సీఎస్ఐ చర్చి నుండి లింగగిరి మెయిన్ రోడ్డు వరకు గల పెద్ద మురికి కాల్వను మొత్తం చైన్ జెసిబి సహాయంతో పూడిక తీయడం జరిగింది, రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నందువలన ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వర్షపు నీరు, ఇండ్ల నుంచి వచ్చే మురికి నీరు మురికి కాలువల ద్వారా సాఫీగా వెళ్లే విధంగా చేయాలని శ్రీయుత కమిషనర్ ఆదేశాల మేరకు సానిటరీ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో ఇట్టి కాలువను కూడికతీయుటం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రాజశేఖర్, సానిటరీ జవాన్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# చిల్కానగర్ డివిజన్ లో కార్పొరేటర్ బన్నాల సుడిగాలి పర్యటన



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 9 (నిజంచెపుతాం)చిల్కానగర్ డివిజన్లోని పలు బస్తీల్లో కాలనీలో జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్ అధికారులతో బస్తీ వాసులతో కలిసి సుడిగాలి పర్యటన చేసిన కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, డివిజన్ లో నీ న్యూ రామ్ నగర్ కాలనీలో, అదేవిధంగా యాదగిరి రేషన్ షాప్ వీధిలో (10) పది లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ పనులను పర్యవేక్షించారు శివాలయం వీధిలో బొడ్రాయి ప్రాంతంలో పెద్ద మస్జీద్ ప్రాంతంలో మరల మైసమ్మ ఆలయం ప్రాంతంలో, తెలంగాణ తల్లి విగ్రహం వెనకాల ప్రాంతంలో, ఎస్సీ కమ్యూనిటీ హాల్ ప్రాంతంలో నాగదేవత ఆలయ ప్రాంతంలో స్టార్మ్ వాటర్ డ్రైన్లను, పలు సిసి రోడ్లను సీవరేజ్ లైన్ లను పరిశీలించడం జరిగింది బాగా దెబ్బతిన్న పైప్ లైన్ లను సిసి రోడ్లకు సీవరేజ్ పైప్ లైన్లకు యుద్ధ ప్రాతిపదికన నూతన ప్రతిపాదనలు తయారు చేయాల్సిందిగా జిహెచ్ఎంసి వాటర్ వర్క్స్ అధికారులను ఆదేశించడం జరిగింది. అనంతరం బస్తీ వాసులతో కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో జిహెచ్ఎంసి వాటర్ వర్క్స్ నుంచి నిధులను వెచ్చించి వీలైనంత తొందరలో పరిశీలించిన పనులు అన్నిటినీ కూడా త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు చేపడతానని బస్తీ వాసులకు హామీ ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో డిఈ వెన్నెల గౌడ్, ఏఈ రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ ,వాటర్ వర్క్స్ మేనేజర్ సత్యనారాయణ, సూపర్వైజర్ ఉపేందర్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, కోకుండా జగన్, మాజీ అధ్యక్షులు చేర్యాల శ్రీనివాస్, సకినాల ప్రసాద్, రామ్ రెడ్డి, ఎండి షఫీ,ఎండీ గౌస్, సకినాల చందు, ఎండీ హమీద్,ఫరీద్, సూరజ్,మొయినుద్దీన్, బస్తీ మహిళలు శారద, చంద్రకళ, జహీదా బేగం, అనసూయ మొదలగు వారు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ పై ఢిల్లీకి వెళ్లిన సీఎం ఏమి సాధించారు...?

**- బీసీలపై ప్రేమ ఉంటే బడ్జెట్ లో లక్ష కోట్లు నిధులు కేటాయించాలి..??**

**- కామారెడ్డి బిసి డిక్లరేషన్ ఏమైంది రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలి...???**

**- దమ్ముంటే ముందుగా మంత్రివర్గంలో బీసీలకు 42 శాతం కేటాయించాలి...????**

**- ఈనెల 14న బీసీ గర్జన నిర్వహిస్తాం..**

**- మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్**





యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: ఆగస్టు 08(నిజం చెపుతాం)బీసీ రిజర్వేషన్ల పై సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో ధర్నా చేపట్టి ఏం సాధించారో ప్రజలకు వివరించాలని, ఎన్నికల ముందు కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకటించిన రాహుల్ గాంధీ ముందుగా సమాధానం చెప్పాలని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు పూర్తయిన ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అని అంటూ బీసీలను మరోసారి మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి బీసీలకు న్యాయం చేస్తున్నట్టు కపట నాటకంతో ఢిల్లీలో ధర్నా చౌక్ వద్ద బీసీలకు 42 శాతం కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని తెలంగాణలోని కాంగ్రెస్ నాయకులని తీసుకొని వెళ్ళి ఏం సాధించారో ప్రజలకు తెలపాలని కోరారు. బీసీ రిజర్వేషన్లు ధర్నాలో ఏఐసీసీ అధ్యక్షులు కార్గే,ఏఐసీసీ సభ్యులు సోనియా గాంధీ,రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ ఈ సమావేశానికి ఎందుకు రాలేదని ప్రశ్నించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేంద్ర ప్రభుత్వం ఆమోదించదని తెలుసు కాబట్టే ఎన్నికల ముందు మేనిఫెస్టో ఇచ్చిన హామీలు,బీసీలకు సబ్ ప్లాన్ ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఆ ఊసే లేదని అన్నారు. అంతేకాకుండా తెలంగాణలో బీసీల కోసం కేటాయించిన 80 వేల కోట్ల రూపాయలు బడ్జెట్ నిధులు ఎక్కడ పోయినాయి అని ప్రశ్నించారు. బీసీల మీద నిజంగా ప్రేమ ఉంటే బీసీలకు ఎంతమందికి మంత్రి పదవులు ఇచ్చావు అని విమర్శించారు. గత ప్రభుత్వంలో కెసిఆర్ బీసీలకు కులాల వారిగా గుర్తింపుని ఇచ్చి లక్షల రూపాయల విలువ గల చేతివృత్తులను ప్రోత్సహించారని గుర్తు చేశారు. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి బీసీల కుల వృత్తులను కనుమరుగు చేశారని, బీసీ గురుకులాలలో విద్యార్థులకు పురుగుల అన్నం,విద్యార్థుల ఆత్మహత్యల ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యార్థులకు 20 నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఫీజు రియంబర్స్మెంట్ ఇస్తామన్న మాటే లేదు,నిజంగా బీసీలకు న్యాయంచేయాలనుకుంటే 9వ షెడ్యూల్ చట్టబద్ధత కల్పించి స్థానిక ఎన్నికలు నిర్వహించి బీసీలకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.లేనిచో బీసీల ఐక్య పోరాటాల ద్వారా ప్రభుత్వాన్ని మెడలు వంచి హక్కులను సాధించుకుంటామని అన్నారు.బీసీల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న మోసపూరిత విధానాలని ఎండబెట్టడానికి ఈనెల 14న కరీంనగర్ లో పెద్ద ఎత్తున బీసీ గర్జన నిర్వహిస్తున్నామని యాదాద్రి జిల్లా బీసీ బిడ్డలు పార్టీలకు అతీతంగా లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేసి బీసీ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కర్రే వెంకటయ్య, టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ గౌడ్,భువనగిరి మండల అధ్యక్షులు జనగాం పాండు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్,రచ్చ శ్రీనివాస్ రెడ్డి,మాజీ జడ్పిటిసి సందెల సుధాకర్,అబ్బగాని వెంకటేష్,ఆలేరు మున్సిపల్ మాజీ చైర్మన్ వస్పరి శంకర్,కూతడి సురేష్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ యువతకు 10 లక్షలు వడ్డీ లేని రుణాల జాడనేలేదు

**- జిల్లా అధ్యక్షులుడి.నారాయణ**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్టు 08 (నిజం చెపుతాం)బీసీలకు 42% రిజర్వేషన్లకై రేవంత్ రెడ్డి కుట్రలపై నేడు బిజెపి జిల్లా కార్యాలయంలో జరిగిన ఒక సమావేశంలో జిల్లా అధ్యక్షులు డి. నారాయణ మాట్లాడుతూ గత ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్ పేరిట బీసీలకు 42% రిజర్వేషన్ ఆరు నెలల్లో సాధించి స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేస్తామని అదే స్థాయిలో విద్యా, ఉద్యోగాలకు కూడా ఇస్తామని బీసీ విద్యార్థులకు ప్రొఫెషనల్ కోర్సుల్లో మూడు లక్షల లోపు ఆదాయం ఉంటే పూర్తి రియంబర్స్మెంట్ ఇస్తామని అది ఇవ్వకపోగా గత బిఆర్ఎస్ హయాంలో పెండింగ్లో ఉన్న బకాయిలను కూడా చెల్లించడం లేదని బీసీ యువతకు 10 లక్షలు వడ్డీ లేని రుణాల జాడనేలేదని కల్లుగీత మత్స్యకార రజక ఫెడరేషన్లకు 10 లక్షలు ఎప్పుడిస్తారని రాష్ట్ర కేబినెట్లో 42% బీసీల రిజర్వేషన్ అమలు చేయాలని ఉమ్మడి ఆంధ్ర తెలంగాణలో 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క బీసీ ముఖ్యమంత్రిని చేయలేదని ప్రస్తుత రాష్ట్ర కేబినెట్, నామినేటెడ్ కార్పొరేషన్ చైర్మన్లు ఎంతమంది బీసీలకు ఇచ్చారో రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని రాబోయే స్థానిక ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ఘోర పరాభవం పొందనున్నాడని జోష్యం చెప్పారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఢిల్లీలోని జంతర్ మంతర్ లో చేసిన ధర్నాకు ఏఐసీసీ ఆమోదం లేని కారణంగానే సోనియా గాంధీ రాహుల్ గాంధీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హాజరు కాలేదని ఢిల్లీ ధర్నా బీసీల కొరకు కాదని ఇది ముస్లింలకు రిజర్వేషన్లకే చేపట్టారని బిజెపిపార్టీ చరిత్రలో మొదటిసారి ఒక బీసీ బిడ్డను ప్రధానమంత్రి చేసిందని 27 మంది బీసీ బిడ్డలను కేంద్ర మంత్రులుగా అనేక రాష్ట్రాల్లో బీసీ సీఎంలను నియమించిందని దళిత గిరిజన మైనార్టీ వర్గాలకు అత్యున్నత పదమైన రాష్ట్రపతిని పదవిని సాధించి పెట్టిన ఘనత బిజెపి దేనని నిజంగా రేవంత్ రెడ్డికి బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వాలనుకుంటే ఆర్టికల్ 340 కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ 1952 ప్రకారం చట్టబద్ధతతో కూడిన ఒక కమిషన్ వేసి అన్ని రకాల ఫార్మాలిటీస్ పూర్తి చేసి పూర్తిగా డాక్యుమెంటేషన్ చేసి అందరిని ఒప్పించగలిగితే సామాజిక న్యాయాన్ని కాంక్షించే పార్టీగా పూర్తిగా మద్దతుగా ఉంటుందని అధికారం కోసం డబ్బు సంచులతో అడ్డంగా దొరికిన దొంగ రేవంత్ రెడ్డి మోదిని తిట్టేదంతా మొగోడు కాదని తీవ్రంగా విమర్శించారు.సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి బి కుమారస్వామి జిల్లా కోశాధికారి భాశెట్టి శ్రీ ను జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు ఎస్సీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు ఆగపోగు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి రెవెన్యూ దరఖాస్తులను పరిష్కరించాలి

**- అదనపు కలెక్టర్ రెవెన్యూ కీమ్యా నాయక్**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 08 (నిజం చెపుతాం)శుక్రవారం పెబ్బేరు, శ్రీరంగపూర్ తహసీల్దార్ కార్యాలయాల్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఉద్యోగుల అటెండెన్స్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. కార్యాలయ సమయానికి ఆలస్యంగా వచ్చే ఉద్యోగులను వివరణ ఇవ్వాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 'భూభారతి' దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఉద్యోగులందరూ నిర్ణీత సమయానికి కార్యాలయానికి హాజరు కావాలని, కార్యాలయ క్రమశిక్షణను పాటించాలని సూచించారు. విధుల్లో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.అలాగే, రికార్డు గదిలోని రికార్డులను సక్రమంగా, భద్రంగా నిర్వహించాలని స్పష్టం చేశారు.పెబ్బేరు లోని సత్యసాయి రైస్ మిల్లును తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ రబీ 2024-25 సీజన్ కు సంబంధించి ఎఫ్ సి ఐ కి సమర్పించవలసిన సి ఎం ఆర్ బియ్యాన్ని వేగంగా అందించాలని మిల్లర్లను ఆదేశించారు.ప్రతిరోజు ఒక ఏసీకే ధాన్యాన్ని సమర్పించాలని ఆదేశించారు.తహసీల్దార్లు,ఇతర రెవెన్యూ అధికారులు తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

# వైసీపీపై ఉన్న కోపాన్ని వైఎస్ఆర్ విగ్రహాల మీద చూపిస్తారా?: షర్మిల

నందిగామ గాంధీ సెంటర్లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని తొలగించిన ఘటనపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వైసీపీపై ఉన్న రాజకీయ కోపాన్ని ప్రజానాయకుడు వైఎస్ఆర్ విగ్రహాలపై చూపించడం దారుణమని ఆమె విమర్శించారు. "వైఎస్ఆర్ గారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చివరి క్షణం వరకు ప్రజల కోసం తన ప్రాణాలను అర్పించారు. ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశానికి దిశానిర్దేశం చేశాయి. అలాంటి మహానేత పేరు పెట్టుకున్నంత మాత్రాన వైఎస్ఆర్... వైసీపీ సొంతం కాదు, పేటెంట్ హక్కు కాదు. తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న నాయకుడి విగ్రహాలను కూల్చడం ఎక్కడి దిక్కుమాలిన చర్య?" అని షర్మిల ప్రశ్నించారు.నందిగామ గాంధీ సెంటర్లో వైఎస్ఆర్ విగ్రహం చుట్టూ వైసీపీ ఏర్పాటు చేసిన అక్రమ నిర్మాణాలను తొలగించడంపై తమకు అభ్యంతరం లేదని, కానీ అదే సాకుతో విగ్రహాన్ని తొలగించడం దుర్మార్గమని ఆమె స్పష్టం చేశారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# సీఎస్ ను కలిసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 9 (నిజం చెబుతాంసచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావును కలిసిన ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు తెలంగాణా తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తరపున, స్వయంగా తన తరపున రెండు విజ్ఞాపన పత్రాలు సీఎస్ కు అందజేసిన హరీష్ రావు కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన 665 పేజీల నివేదిక ప్రతులను తమకు అందజేయాల్సిందిగా సీఎస్ రామకృష్ణా రావును కోరిన ఎమ్మెల్యే హరీష్ రావు ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావుతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసిన ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, బండారు లక్ష్మారెడ్డి



తదితరులు పాల్గొన్నారు

# ది గ్లోబల్ మైండ్స్ హైస్కూల్లో రక్షాబంధన్ వేడుకలు





జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఆగస్టు 08: భూపాలపల్లి కేంద్రంలోని ది గ్లోబల్ మైండ్స్ హైస్కూల్లో శ్రావణమాసంలో వచ్చే పౌర్ణమి రోజున జరుపుకునే రాఖీ పండుగను ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థుల్లో అన్నాచెల్లెళ్లు లేదా అక్కా తమ్ముళ్ల మధ్య సంబంధాన్ని నెలకొలిపే విధంగా విద్యార్థినులు ప్రతి విద్యార్థికి రాఖీ బంధాన్ని ఏర్పరిచారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ వట్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ రాఖీ అనగా రక్షించడమని సోదరులు, సోదరీమణుల మధ్య ప్రేమానురాగాల అనుబంధాన్ని తెలియజేసేదని, ఈ పండుగ గురించి పురాణాల్లో అనేక కథలు ప్రచారంలో ఉన్నప్పటికీ నేటికీ అన్నాచెల్లెళ్ల ఆత్మీయతకు, అనురాగానికి ప్రతీకగా జరుపుకుంటారని తెలియజేశారు. ఉపాధ్యాయినిలు, ప్రిన్సిపాల్ కు సహచర ఉపాధ్యాయులకు రాఖీ కట్టి వారి నుండి చిరుకానుకలు పొంది సోదర, సోదరీమణుల అనుబంధాన్ని బలపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ టి. రాజేందర్ రెడ్డి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గొర్రెలు,మేకలకు వ్యాధి నిరోధక టీకాలు వెయ్యాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 08 (నిజం చెపుతాం)జిల్లా కేంద్రంలోని రాజనగరం సమీపంలో శుక్రవారం గొర్రెలు మేకల కోసం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన టీకాల క్యాంపును సందర్శించారు. ఈ సందర్భంగా గొర్రెలు మేకలకు టీకాలు వేయడాన్ని కలెక్టర్ పరిశీలించారు.కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గొర్రెలు, మేకలకు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని ఆదేశించారు. ప్రస్తుతం నీలి నాలుక వ్యాధి సోకకుండా అన్ని గొర్రెలు మేకలకు బ్లూ టంగ్ వ్యాక్సిన్ ఇవ్వాలని చెప్పారు. గొర్రెలకు టీకాలు ఇచ్చే ముందు రోజు సంబంధిత రైతుకు సమాచారం ఇవ్వాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి మొత్తం ఎన్ని టీకాలు పంపిణీ చేయడం జరిగిందని పశు సంవర్ధక శాఖ అధికారిని ప్రశ్నించగా, 3.39 లక్షలు టీకాలు రావడం జరిగిందని బదులిచ్చారు. అక్కడే ఉన్న రైతులు మాట్లాడుతూ గొర్రెలు మేకలకు నటల నివారణ మందులు పంపిణీ చేయాలని కలెక్టర్ ను కోరగా.. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అదేవిధంగా గొర్రె పిల్లలు శునకాల బారిన పడకుండా సంరక్షణగా జాలి పంపిణీ చేయాలని కలెక్టర్ ను కోరగా పరిశీలిస్థామని చెప్పారు. జిల్లా పరిషత్ సంవర్ధక అధికారి వెంకటేశ్వర్ రెడ్డి, పశుసంవర్ధక వైద్యులు, ఇతర అధికారులు, స్థానికులు కురుమూర్తి, గోపాల్, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# హర్ ఘర్ తిరంగా అభియాన్‌ను విజయవంతం చేయండి





### - జిల్లా కన్వీనర్,జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 08 (నిజం చెపుతాం)నేడు బీజేపీ జిల్లా కార్యాలయం లో మండల అధ్యక్షులు వెంకటేష్ అధ్యక్షతన హర్ ఘర్ తిరంగా వనపర్తి మండల కార్యశాల నిర్వహించడం జరిగింది.మండల కార్యశాలకు ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధికార ప్రతినిధి,హర్ ఘర్ తిరంగా అభియాన్ జిల్లా కన్వీనర్ పెద్దిరాజు మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు మార్గ నిర్దేశం మేరకు ఆగస్టు 9 నుండి 15 వరకు హర్ ఘర్ తిరంగా అభియాన్ ప్రతి పోలింగ్ బూత్ లో నిర్వహించాలని పోలింగ్ బూత్ కు ఒక ప్రముఖ్ నియమించి ప్రతి ఇంటికి త్రివర్ణ పతాకం అందించి అధిక శాతం పిల్లల చేత జెండా ఆవిష్కరణ చేయించాలని స్వాతంత్ర సమరయోధుల విగ్రహాలు స్మారక చిహ్నాలు సందర్శించి స్వచ్ఛభారత్ ద్వారా పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించాలని ఆ మహనీయుల విగ్రహాలను స్మారక చిహ్నాలను శుద్ధి చేయాలని స్వాతంత్ర సమరయోధులను స్వాతంత్ర అమరవీరులను దేశ రక్షణ కొరకై అమరులైన జవాన్ల కుటుంబాలను అమరవీరుల కుటుంబాలను సందర్శించి హర్ గర్ తిరంగా అభియాన్ ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సందేశాన్ని తెలియజేసి కుటుంబాన్ని ఘనంగా సత్కరించాలని భారతదేశ ఆర్థిక మూలాల మీద దాడి చేయడమే లక్ష్యంగా కాశ్మీర్ లోని పెహల్గమ్ లో పాకిస్తాన్ టెర్రరిస్టులు జరిపిన ఉగ్రదాడికి కౌంటర్ గా ఆపరేషన్ సింధూర్ సైనిక చర్య విజయవంతాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు కేంద్ర మంత్రులు పార్లమెంటులో మాట్లాడిన ప్రసంగాలను మనం కార్యక్రమం నిర్వహించే ప్రదేశాలలో వీడియోల ద్వారా వినిపించే ప్రయత్నం చేయాలని మొదటగా ప్రతి బిజెపి కార్యకర్త తన నివాస గృహం మరియు సొసైటీ భవనాల మీద త్రివర్ణ పతాకం ఎగురవేసి మీ వార్డులు గ్రామాల్లో అన్ని ఇళ్ల పైన త్రివర్ణ కార్యాచరణ రూపొందించుకోవాలని స్కూలు కాలేజీలు ప్రభుత్వ కార్యాలయాలు గ్రామపంచాయతీ అంగన్వాడీ కేంద్రాలలో అందరూ కార్యక్రమంలో పాల్గొనే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని పిలుపునిచ్చారు.మండల కార్యశాలలో జిల్లా ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి రామన్న గారి వెంకటేశ్వర రెడ్డి కోశాధ్యక్షులు బాశెట్టి శ్రీనివాసులు జిల్లా కౌన్సిల్ సభ్యులు పి.బాలరాజు మండల అధ్యక్షులు సంద వెంకటేష్ ప్రధాన కార్యదర్శి చిన్న నరసింహ, వెంకటేష్ నాయక్, అంజి, సంపత్ ,సోమన్న, నాగరాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిన్నటి వర్షం నుంచి తేరుకోకముందే..

గురువారం రాత్రి కురిసిన కుండపోత వర్షం సృష్టించిన బీభత్సం నుంచి తేరుకోకముందే భాగ్యనగరానికి మరో భారీ వర్షపు హెచ్చరిక జారీ అయింది. నగరంలో మరో రెండు గంటల్లో అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఈ నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) యంత్రాంగం, హైడ్రా రెస్క్యూ బృందాలు పూర్తిగా అప్రమత్తమయ్యాయి. ప్రజలు అత్యవసర పనులు ఉంటే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని అధికారులు తీవ్రంగా హెచ్చరిస్తున్నారు.

# పుల్లారెడ్డి ఫార్మసీ కళాశాలలో స్నాతకోత్సవం







గండిపేట్, ఆగస్టు 8 (నిజం చెపుతాం): మెహిదీపట్నంలోని జి పుల్లారెడ్డి ఫార్మసి కళాశాల స్నాతకోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ పోలీస్ అకాడమీ ఐపీఎస్ అభిలాష, నిజం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సన్స్ నెఫ్రాలజిస్ట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీ భూషణ్, గచ్చిబౌలి ఏఐజి హాస్పిటల్ డైరెక్టర్ న్యూరో సర్జరీ, సైన్స్ సర్జరీ డాక్టర్ సుభాన్ రాజ్, ఆప్టిమస్ ఫార్మసీ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫార్మసీ రంగంలో అనేక అవకాశాలు ఉన్నాయని, సాంకేతిక పరిజ్ఞానాన్ని సరైన విధంగా ఉపయోగించుకోవాలని తెలిపారు. ఫార్మసీ రంగంలో ఎదురయ్య సవాళ్లను అధిగమించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బి ఫార్మసీ మరియు ఫార్మాసి పూర్తి చేసుకున్న విద్యార్థులకు, కళాశాల ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ బి. మాధవరెడ్డి పట్టాలు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# పండుగ సాయన్న జయంతి.. ఘనంగా నివాళులు.

శేరిలింగంపల్లి,ఆగష్టు 08 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – తెలంగాణ సుపుత్రుడు, నిరంకుశ పాలనను ఎదిరించిన బహుజన యోధుడు పండుగ సాయన్న ముదిరాజ్ జయంతిని శుక్రవారం రాయదుర్గంలోని పట్టణ ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు. ఈ వేడుకలను గ్రేటర్ హైదరాబాద్ బీసీ యువగళం అధ్యక్షుడు నీరుడి కిరణ్ ముదిరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కిరణ్ మాట్లాడుతూ %–% "స్వాతంత్ర సమరయోధుల చరిత్రలో పండుగ సాయన్నకు ప్రత్యేక స్థానం ఉంది. నిజాం దమన విధానాలను ఎదిరించి, సామాన్యుల హక్కుల కోసం పోరాడిన ఆయన్ను ప్రజలు తెలంగాణ రాబిన్ హుడ్‌గా గుర్తుంచుకుంటారు" అని తెలిపారు. "తనదైన శైలిలో స్వయం పాలనను ఏర్పాటు చేసి, బహుజన రాజ్యాన్ని స్వప్నంగా మలిచిన సాయన్న మార్గం యువతకు ఆదర్శంగా నిలవాలి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘానికి చెందిన నేతలు సడల నరేందర్, నీలం నరేందర్, నీలం సురేందర్, నరిగెల ప్రభాకర్,



గనుగు దయాకర్, నిరుడు దేవేందర్, నిరుడు సురేష్, నీరుడి శంకర్, గోరెంక శ్రీశైలం, పెండ్యాల నర్సింగ్ రావు, లింగంపల్లి మల్లేష్, ఇండ్ల జగదీశ్, నీరుడి నవీన్, ఇండ్ల నవీన్, లింగంపల్లి కాశీవిశ్వనాథ్, మేకల వెంకటేష్, మేకల నర్సింగ్, మహేష్ ముదిరాజ్ పాల్గొన్నారు.

# ప్రజలందరికీ శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం శుభాకాంక్షలు

### -కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.

శేరిలింగంపల్లి, ఆగష్టు 08 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం సుజాత నాగేందర్ యాదవ్ నల్లగండ్ల లోని వర్టెక్స్ కింగ్ స్టన్ పార్క్ విల్లాస్ లోని వారి స్వగృహంలో రాగం వారి కుటుంబ సమేతంగా "శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని" విశేషమైన పుష్పలంకరణతో, పండిత శ్రేష్ఠులతో సాంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ వరలక్ష్మి వ్రత వేడుకలో శేరిలింగంపల్లి శాసనసభ్యులు ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అన్న ప్రసాదాలను స్వీకరించి శ్రీ వరలక్ష్మీ మాత కృపకు పాత్రులయ్యారు. ఈ సందర్భంగా రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రజలందరిపై శ్రీ వరలక్ష్మీ అమ్మవారి కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ శ్రీ శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, సీనియర్ నాయకులు మారబోయిన రాజు యాదవ్, చందానగర్ సీఐ విజయ్, ఆనంద్ ,



మాజీ కౌన్సిలర్ సోమదాస్, మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, సీనియర్ నాయకులు రామ్ మోహన్ రెడ్డి, కొండల్ రెడ్డి, కృష్ణ రెడ్డి, రవి యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, శ్రీనివాస్, బస్వరాజ్, రాగం వారి కుటుంబ సభ్యులు, పలువురు ముఖ్య నాయకులు బంధు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణ మాసం...ప్రత్యేక పూజలు

### - గుడికి భక్తులు వెళ్లాలంటే దారి ఎలా

కేశంపేట ఆగస్టు 8) నిజం చెపుతాం) కేశంపేట మండల పరిధిలోని కాకునూరు శివారులో రామలింగేశ్వర స్వామి ఆలయం దారి లేదు, తెలుగు నెలలల్లో శ్రావణ మాసం అత్యంత పవిత్రమైనదని ప్రజల అపార నమ్మకం.ఈమాసంలో అన్ని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడుతుంటాయి.ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మనసులో ఉన్న కోరికలు నెరవేరాలని దేవుళ్ళకు మొక్కుకుంటారు.కోర్కెలు నెరవేరిన వారు మొక్కులు అప్పుజెప్పుకుంటారు. ఈనేపథ్యంలోనే రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం కాకునూరు గ్రామ శివారులో గల శ్రీ మహాలింగేశ్వర స్వామి ఆలయం ఉన్నది.శ్రావణమాసంలో కాకునూరు గ్రామంతోపాటు మండలంలోని గ్రామాల ప్రజలే కాక ఇతర మండలాల నుండి కూడా భక్తులు ఈశివలింగాన్ని దర్శించుకోవడానికి వస్తారు.కానీ గుడికి వెళ్లే మార్గంలో ఉన్న రోడ్డంతా పూర్తిగా పాడైపోయింది.కురుస్తున్న వర్షాల కారణంగా పారుతున్న వరదలకు ఉన్న మట్టి రోడ్డ%శీ%త కొట్టుకుపోయి రాతితో నిర్మించిన కల్వర్టు మాత్రమే



మిగిలిపోయింది.దీంతో వాహనాలల్లో గుడికి వెళ్లే భక్తులకు,అటుగా వ్యవసాయ పొలాల్లోకి వెళ్లే రైతులకు రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. తెగిపోయిన వద్ద రోడ్డుకు మట్టి వేస్తున్నారు మళ్లీ తెగిపోతుంది.ఈతంతు ప్రతి సంవత్సరం ఆయా పార్టీల నాయకులు చేపట్టడం నిత్యకృత్యంలో మారింది.నాణ్యమైన నూతన కల్వర్టును నిర్మించి గుడికి వెళ్లే భక్తులకు,అటుగా వ్యవసాయ పొలాల్లోకి వెళ్లే రైతులకు రోడ్డు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# గవర్నమెంట్ ఐటిఐలో రక్షాబంధన్...





గండిపేట్, ఆగస్టు 8 (నిజం చెపుతాం): రక్షాబంధన్ పండుగని పురస్కరించుకొని శుక్రవారం గవర్నమెంట్ ఐటిఐ మల్లేపల్లి మహిళా సిబ్బంది, సివిల్ సప్లై డిపార్ట్మెంట్ లోని ఏ ఎస్ ఓ జ్యోతి, టీజీవో జిల్లా అధ్యక్షులు ఎం బి కృష్ణ యాదవ్ కు రాఖీ కట్టి అన్నా చెల్లెలు అనుబంధం, బంధానికి గుర్తుగా పండుగను జరుపుకుంటారని తెలియ చేశారు. ఈ సందర్భంగా కృష్ణ యాదవ్ అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయా నీది... ఆచారి

**- కాంగ్రెస్ నాయకులు...**



మాడ్గుల ఆగస్టు 08(నిజం చెపుతాం): కల్వకుర్తి నియోజకవర్గం ప్రజలు ఆరుసార్లు ఎమ్మెల్యేగా బిజెపి తరఫున పోటీ చేసిన తల్లోజు ఆచారిని విస్మరించినా తీరు మారకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి నీదా అని కల్వకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గాదేమోని దళపతి గౌడ్,రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్,హుస్సేన్, లు విమర్శలు చేసే ముందు వెనకా ముందు ఆలోచన చేసి విమర్శించాలి కానీ నోరు ఉందని ఇష్టానుసారం విమర్శలు చేయొద్దని జాతీయ బిసి కమిషన్ చైర్మన్ గా, రాష్ట్ర సీనియర్ బిజెపి నాయకులుగా పేరున్న తల్లోజు ఆచారి కల్వకుర్తి నియోజకవర్గానికి వెనకబడ్డ దళిత గిరిజన బీసీ బిడ్డలకు నువ్వు ఏమి చేశావని ప్రశ్నించారు.శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ గురువారం నాడు మాడ్గుల మండల కేంద్రంలో వృద్ధులు, వితంతువులకు పింఛన్లు మంజూరు చేయడం లేదని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ బీసీ కమిషన్ సభ్యుడు తల్లోజాచారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై విమర్శలు చేయడం ఎంతవరకు సబబు అని నీకంటే తదుపరి రాజకీయాలకు వచ్చిన రేవంత్ రెడ్డి జిల్లా పరిషత్ సభ్యుని నుంచి అంచలు అంచలుగా ఎదిగి నేడు ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించాడని కానీ నీవు కల్వకుర్తి ప్రజల మనసును గెలుచుకోలేకపోయామని ఓటమిలో చరిత్ర సృష్టించావని అన్నారు.బిజెపి పాలిత రాష్ట్రాలలో పింఛన్లు ఏపాటిస్తున్నారో తెలుసుకోవాలని ప్రజలను

# విద్యుత్ సమస్యలు రాకుండా చూడాలి

**- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
**- విద్యుత్ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే**



షాద్ నగర్ ఆగస్టు 8 (నిజం చెపుతాం బీనియోజకవర్గంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ప్రణాళికతో వ్యవహరించాలని విద్యుత్ శాఖ అధికారులకు షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ గారు సూచించారు. శుక్రవారం షాద్ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యుత్ అధికారులతో ఆయన సమీక్షా నిర్వహించారు. నియోజకవర్గంలో ట్రాన్స్‌ఫార్మర్ల, పోల్స్,వైర్స్ కోసం కొంత మంది రైతులు ఇబ్బంది పడుతున్నారని తన దృష్టికి వచ్చిందని, అందుకే ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారిని కలిసి పెద్ద ఎత్తున ట్రాన్స్ఫార్మర్లు,విద్యుత్ సామాగ్రిని మంజూరు చేయించానని తెలిపారు. ఇప్పుడు మంజూరు అయిన ట్రాన్స్ఫార్మర్,విద్యుత్ సామాగ్రి తో వెంటనే సమస్యలు పరిషారమయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఎక్కడైనా ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్ అయితే రిపేర్ అయిన ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో బిగించడానికి ప్రత్యామ్నాయంగా కొన్ని ట్రాన్స్‌ఫార్మర్ లను అందుబాటులో ఉంచుకోవాలి తెలిపారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఏర్పడితే విద్యుత్ శాఖ సిబ్బంది అందుబాటులో ఉండి సమస్య పరిష్కరించాలని కోరారు. సమీక్షలో అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ముఖ్య, విద్యుత్ డీఈ, ఎడిఈ,ఏఈలు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీకి షాక్

**- బీఆర్ఎస్ లోకి భారీగా చేరికలు**




షాద్ నగర్ ఆగస్టు 8( నిజం చెపుతాం ) స్థానిక సంస్థల ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీకి షాక్ ఇచ్చారు ఆ పార్టీ నేతలు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజలకు ఇచ్చిన హామీలు, నాయకత్వ లోపం వంటి కారణాలతో ఆ పార్టీ నేతలు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ వైపు మలుపుతున్నారు. శుక్రవారం నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు స్థానిక మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ సమక్షంలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పార్టీలో చేరిన కొడిచెర్ల యాదయ్య , అప్పల యాదయ్య, కొడిచెర్ల వెంకటేష్, నీరటి యాదయ్య, ఏనుగొండ శేఖర్ లకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఇంటి పార్టీ, తెలంగాణ ప్రజల సంక్షేమాన్ని ఆకాంక్షించే పార్టీ, నిత్యం తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా పనిచేసే ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. అధికారాన్ని కోల్పోయినప్పటికీ కేసీఆర్ సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని ప్రజలు మర్చిపోలేకపోతున్నారని, ఆయన లేని లోటు ప్రత్యక్షంగా కనిపిస్తుందని సామాన్య ప్రజలు సైతం చర్చించుకుంటున్నారని చెప్పారు. నర్సప్పగూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేతలు గులాబీ పార్టీలో చేరడం సంతోషకరమని, ఖచ్చితంగా వాళ్ళ ఎదుగుదలకు తనవంతుగా కృషి చేస్తానని చెప్పారు. గులాబీ పార్టీలో చేరిన నేతలు మాట్లాడుతూ అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలోనే మన ప్రాంతం అభివృద్ధి చెందిందని, బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు, రైతుల సంక్షేమం ప్రగతి బాటలో కొనసాగిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రెండు సంవత్సరాలు కావస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరకపోవడంతో కాంగ్రెస్ నేతలు ప్రజలకు సమాధానాలు చెప్పలేకపోతున్నారని తెలిపారు. కచ్చితంగా బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కోసం తమవంతుగా కృషి చేస్తామని, మరో మారు అంజయ్య యాదవ్ ను ఎమ్మెల్యేగా చేసి షాద్ నగర్ గడ్డపై గులాబీ జెండాను ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, నర్సప్పగూడ గ్రామ మాజీ సర్పంచ్ గోవిందు అశోక్, సత్యం, భూపాల్, శేఖర్, నాయకులు నటరాజ్, దేవేందర్ యాదవ్, కోస్గి శ్రీనివాస్, కాట్న శ్రీశైలం, బచ్చలి నరసింహా, కానుగు ఆనంతయ్య, పిల్లి శేఖర్, జూపల్లి శంకర్, సంగప్ప తదితరులు పాల్గొన్నారు

# రాఖీలకు... బలే గిరాకీ..




**- దుకాణాల వద్ద మహిళల సందడి..**

చర్ల ఆగస్టు 8 (నిజం చెపుతాం) మండలంలో శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని దుకాణాల వద్ద రాఖీలు. స్వీట్స్ కొనుగోలు చేసేందుకు మహిళలు కొనుగోలు చేసేందుకు అధిక సంఖ్యలో కనిపిస్తున్నారు ఎక్కడ చూసినా మహిళా సందడి కానొచ్చింది. అన్నా చెల్లి అక్క తమ్ముడు రక్ష బంధన్ గుర్తుగా రాఖీలు కట్టేదుకు సుదూర ప్రాంతాల నుండి పల్లెలకు తరలివస్తున్నారు తమ సోదరీ సోదరులకు రాఖీలు కట్టి తీపి గుర్తుగా స్వీట్ తినిపిస్తూ వారి ఆశీర్వాదం పొందడం . వారికి రాఖీ గుర్తుగా వారికి తోసింది కానుకగా ఇవ్వటం ఆనవాయితీ.

## స్నేహపురి కాలనీలో డ్రైనేజీ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ శాంతి శేఖర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 9 (నిజం చెబుతాం)ఐదు లక్షల రూపాయల వ్యయంతో స్నేహపురి కాలనీ లో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ పర్యవేక్షించడం జరిగింది చాలా కాలంగా ఉన్న సమస్యను పరిష్కరిస్తున్నందుకు కాలనీవాసులు కార్పొరేటర్కు కృతజ్ఞతలు తెలియజేశారు డ్రైనేజీ నిర్మాణం తరువాత సిమెంటు రోడ్డు వేయాలని కోరడం జరిగింది దానికి కార్పోరేటర్ ప్రతిపాదనలు పంపడం జరిగిందని తొందర్లోనే నిధులు మంజూరు చేయించి రోడ్లు కూడా వేయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ కే జే ఎన్ రెడ్డి భూపాల్ రెడ్డి వెంకటస్వామి భూమయ్యబి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ సీవరేజ్ సూపర్వైజర్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు



## కాకర్ల పాలగుట్ట శ్రీ రుక్మిణి సమేత సంతాన వేణుగోపాలస్వామి

# ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు

**- కోరిన వరాలనిచ్చే సిరుల తల్లి**
**-మన సనాతనం! నిత్య నూతనం!!**

ఆగస్టు 8 (నిజం చెపుతాం న్యూస్): వైరా ప్రతినిధి గోగులు వెంకటేశ్వర్లు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం కాకర్ల గ్రామం (పాలగుట్టపై) శ్రీ రుక్మిణి సమేత సంతాన వేణుగోపాలస్వామి వారి ఆలయ కమిటీ చైర్మన్ ఢిల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ స్వామి అమ్మవారి ఆలయం ఎంతో పవిత్రమైనదని భక్తులు కోరిన కోర్కెలు తీర్చే మహిమాన్వితమైన పుణ్య క్షేత్రమని ఇక్కడ చుట్టుప్రక్కల చెట్లు వనాలు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ గుడి ఉన్నదని పునర్ నిర్మాణము జరిగిన దగ్గర నుండి భక్తుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతున్నందున భక్తుల సౌకర్యార్థం ఈ గుడిని ఇంకా అభివృద్ధి పరిచి ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలని కొండలపైన గుడిలో ఉండడం అన్నది చాలా అరుదుగా తక్కువచోట్ల ఉంటవి అందులో మన గ్రామంలో ఉండటం మన అదృష్టం భక్తులు స్వామివారికి నైవేద్యము చేయుటకు ఎండలో వానలోనే చేయాల్సి వస్తోంది దానికి సంబంధించి రూములు మరియు పూజారులైన అయ్యవార్లకు సంబంధించి రూములు భక్తులు విడిది చేయుటకు కూడా సౌకర్యవంతమైన రూములు ఏర్పాటు చేసి అభివృద్ధి చేసినట్లయితే పరిసర ప్రాంత భక్తులే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి కూడా భక్తులను పెంచుకోవచ్చని ఇప్పటికే జడ్జిలు లాయర్లు డాక్టర్లు కూడా వస్తున్నారని ప్రభుత్వం ఇంకా నిధులు కొన్ని సమకూర్చినట్లయితే ఎక్కువమంది భక్తులు రావడానికి అవకాశం ఉంది హిందూ సంప్రదాయంలో శ్రావణమాసంలో వచ్చే రెండవ శుక్రవారం మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఎంతో పవిత్రంగా జరుపుకునే పూజ వరలక్ష్మీ వ్రతంలక్ష్మీదేవి ఆశీస్సులు అమ్మవారి కరుణ కటాక్షంతో ప్రజలందరూ ఎల్లప్పుడూ సుఖసంతోషాలు,అష్ట ఐశ్వర్యాలు,ఆరోగ్యం, సౌభాగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ భక్తులందరికీ శ్రీ వరలక్ష్మి వ్రతం శుభాకాంక్షలు అని అన్నారు కాకర్ల గ్రామంలోని వేంచేసి ఉన్న అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయ కమిటీ చైర్మన్ కళ్యాణం వెంకటప్పయ్య మాట్లాడుతూ తెలుగింటి ఆడపడుచులందరూ భక్తిశ్రద్ధలతో చేసుకొనినే శ్రావణ మాస వరలక్ష్మీ వ్రతము అమ్మ జగన్మాత లక్ష్మీదేవి ఆశీస్సులు అందరిపై ఉండాలని అన్నారు రాచబంటి వెంకట్ నరసయ్య మాట్లాడుతూ సిరిలు ఇచ్చే సిరుల తల్లి వరాలిచ్చే వరాల తల్లి అత్యంత భక్తితో శ్రద్ధలతో చేసుకుంటున్న వరలక్ష్మీ వ్రతం శుభవేళ మహిళలందరికీ వారి ఇంట సిరిసంపదలు పెరగాలని అనుబంధాలు ఆప్యాయతలు మరింత వృద్ధి చెందాలని ఆనందం ఆరోగ్యం తాండవించాలని మనసారా కోరుకుంటూ అందరికీ శుభం జరగాలని అమ్మవారిని కోరుతున్నాను అన్నారు శ్రీ వరలక్ష్మీ మాత అమ్మవారి పూజా కార్యక్రమం అంతా ఫణీంద్రచార్యులు అయ్యవారి సమక్షంలో చేయడం జరిగింది ఈ వ్రతకల్పం గురించి పరమశివుడే జగన్మాత పార్వతీదేవితో ఇలాచెప్పడం జరిగింది ఈ వ్రతం ప్రతి సంవత్సరం శ్రావణమాసం రెండవ శుక్రవారం రోజున మహిళలు ఉదయమే తలంటు స్నానమాచరించి భక్తిశ్రద్ధలతో శ్రీ వరలక్ష్మిఅమ్మవారిని శక్తి కొలది పూజించిన వారికి వారి ఇంట పుత్ర సంతానం అభివృద్ధి జరిగి ధన కనక వస్తు వాహనములతో సుఖశాంతులు కలిగి ఉందురని ఈ ఉత్తమమైన వ్రతమును బ్రాహ్మణది అన్ని జాతుల వారు చేయవచ్చును అట్లు చేసిన వారికి సర్వ సౌఖ్యంబులను కలిగి సుఖముగా ఉందురని అమ్మవారి కథను వినినంతనే ప్రసాదం స్వీకరించి నంతనే సకల పాపాలు నసించి సిరి సంపదలు ప్రాప్తించును అని పరమేశ్వరుడే జగన్మాత పార్వతి దేవితో చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ సేవా సమితి సభ్యులు చెరుకుమల్లి నవీన్ మిరియాల రమేష్ చీమకుర్తి నారాయణ మరియు భక్తులు పాల్గొన్నారు.

# ఐరీష్ స్కూల్ లో ఘనంగా బోనాల వేడుకలు



ఆగస్టు 8 సూర్యపేట .నిజం చెపుతాం న్యూస్ సూర్యాపేట : జిల్లా కేంద్రంలోని విద్యానగర్ గల ఐరీష్ ఒలంపియాడ్ స్కూల్లో శుక్రవారం బోనాల పండుగ సంబరాలను విద్యార్థులు, ఉపాధ్యాయులు, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయలు ప్రతిబింబించే విధంగా ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బాలురు పోతురాజుల వేషాలతో సందడి చేయగా, బాలికలు బోనాలు ఎత్తుకుని ఊరేగించారు. శ్రావణ మాసంలో జరుపుకునే ముఖ్యమైన పండుగ బోనాల పండుగ అని అన్నారు. విద్యార్థులకు అనాదిగా వస్తున్న మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులు ఇళ్లలో తయారు చేసిన నైవేద్యాన్ని తలపై పెట్టుకుని ఊరేగింపు నిర్వహించారు.విద్యార్థుల సంప్రదాయ వస్త్రధారణ,డప్పు చప్పుళ్లు, పోతరాజు వేషధారణ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఐరీష్ ఒలంపియాడ్ స్కూల్ కరస్పాండెంట్ మన్నె మురళీధర్, ప్రిన్సిపాల్ నంద్యాల సృజనా రెడ్డి, జి, భవానీ, పలుసు జ్యోతి, జె, రాధిక, ఎండీ అస్మా, మౌనిక, ఉదయశ్రీ, వర్షిని, అటెండర్ సట్టు శ్రీను,విద్యార్థులు, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

## చిల్కానగర్ చౌరస్తాలో పండుగ సాయన్న జయంతి వేడుకలు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 9 (నిజం చెబుతాం)చిల్కానగర్ చౌరస్తాలో తెలంగాణ బందూక్ ప్రజావీరుడు ముదిరాజ్ ముద్దుబిడ్డ పండుగ సాయన్న జయంతి వేడుకలను చిల్కానగర్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర నాయకులు బేతి సుభాష్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు తాండూరి శ్రీనివాస్ నిజ్జన రమేష్ ముదిరాజ్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పండుగ సాయన్న పోరాటం చేశారని పెత్తందార్లుకు, భూస్వాములకు వ్యతిరేకంగా సాయన్న ప్రజా పోరాటం నడిపిపారని రోజుల్లో ప్రజలను దోచుకుంటూ పన్నులు విధిస్తూ.. పేదోడి తాగే గంజిని గుంజుకుంటున్న రజాకార్లను ఎదుర్కొని రజాకార్లు బడుగు బలహీన వర్గాల ప్రజల మాన ప్రాణాలను రక్షించడం కోసం పెద్ద ఎత్తున ఉద్యమం నడిపిన బహుజన నాయకుడు పండుగ సాయన్న అని ఉన్నవారిని లాకోనీ లేనిడికోడికి పంచిపెట్టిన మహనీయుడు తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించారు. చిల్కానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కొంపల్లి రవీందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, చిల్కానగర్ ముదిరాజ్ సంఘం సభ్యులు గోనె అంజయ్య ముదిరాజ్, జిన్నా లక్ష్మి నారాయణ ముదిరాజ్, కొంపల్లి బాలరాజు ముదిరాజ్, గుర్రాల భీమ్మయ్య ముదిరాజ్, పాల్వంచ




విఠల్ ముదిరాజ్, దాసరి సిద్ధయ్య ముదిరాజ్, ముక్కల రామకృష్ణ ముదిరాజ్, పిట్లల నరేష్ ముదిరాజ్, పంగ సత్యనారాయణ ముదిరాజ్, కావాలి నర్సింహ్మ ముదిరాజ్, గుర్రాల మల్లేష్ ముదిరాజ్, నక్కబొయిన కేశవులు ముదిరాజ్, సీకూరి కృష్ణ ముదిరాజ్, కొంపల్లి రాజు ముదిరాజ్, మల్లేష్ ముదిరాజ్, పోనబోయిన సుధాకర్ ముదిరాజ్, ఎక్కలదేవి నర్సింహ్మలు ముదిరాజ్, తాటి గిరి ముదిరాజ్, పిట్ల శ్రీనివాస్ ముదిరాజ్, దండు యాదగిరి ముదిరాజ్, జిల్లాల ప్రవీణ్ ముదిరాజ్, శివకుమార్ ముదిరాజ్ మరియు ముదిరాజ్ సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేటీఆర్ తో శేరిలింగంపల్లి నియోజకవర్గం సమస్యల గురించి చర్చిస్తున్న మారబోయిన రవి యాదవ్

శేరిలింగంపల్లి, ఆగష్టు 08 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - గురువారం నంది నగర్ లోని కేటీఆర్ అన్న నివాసం యందు కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు అన్న ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కెటిఆర్ అన్న ముఖ్య అతిథిగా పాల్గొని నిర్వహించిన శేరిలింగంపల్లి ముఖ్యనాయకుల సమీక్షా సమావేశంలో మాధవరం కృష్ణారావు మరియు కల్వకుంట్ల తారక రామారావు (కేటీర్) అన్న దిశా నిర్దేశం చేయటం జరిగింది. బి ఆర్ ఎస్ పార్టీ నుండి వెళ్లిన ఏ లీడర్ ని కూడా తిరిగి తీసుకోవడం లేదని తేల్చి చెప్పిన కేటీఆర్. ఈ సమావేశంలో పాల్గొన్న శేరిలింగంపల్లి నాయకులు, మహిళనాయకులు మరియు విద్యార్థి నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేలకోట్ల రూపాయల నిధులతో శేర్లింగంపల్లి నియోజకవర్గం ను అభివృద్ధి చేశామని ఇదే విషయాన్ని నేటికీ ప్రజలు గుర్తుపెట్టుకున్నారని ప్రజల్లో ఉంటూ చేసిన అభివృద్ధిని వివరిస్తూ వారికి ఏదైనా సమస్య ఉన్నా కూడా పరిష్కరించే దిశగా



నాయకులు కార్యకర్తలు ముందుకు వెళ్లాలని. తిరిగి మళ్లీ బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని మళ్లీ పూర్వ వైభవం తీసుకొద్దామని పిలుపునిచ్చారు. కెసిఆర్ కేటీఆర్ అనే నినాదాలతో దద్దరిల్లిన సమావేశం. ఆగస్టు 24న ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం. మీ, మారబోయిన రవి యాదవ్ గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ శేరిలింగంపల్లి నియోజకవర్గం.

# సఖి మహిళా మండలి ఆధ్వర్యంలో నంది అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం

**- చైర్మన్ అండ్ ఫౌండర్ నరాల సత్యనారాయణ**






భద్రాచలం ఆగస్టు 8(నిజంచెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:సఖి ఆధ్వర్యంలో నంది అవార్డ్స్ ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆగస్టు 31వ తేదీన మధ్యాహ్నం రెండు గంటల నుండి 5 గంటల వరకు కలదు. హైదరాబాదులోని సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియం బషీర్బాగ్లో ఈ ప్రోగ్రాంను నిర్వహించుచున్నాము.సఖి మహిళా మండలి లో కష్టపడి పనిచేసిన సోదరీమణులకు గుర్తింపును తెచ్చే విధంగా సఖి మహిళా మండలి భావితరాలకు ఆదర్శంగా ముందుకు పోతుంది సఖి మహిళా మండలి తరఫున 1400 కుటుంబాలకు సేవా కార్యక్రమాలు చేశాం. 170 కుటుంబాలకు విద్యాపరంగా సహాయం చేసాము. 210 కుటుంబాలకు ఆరోగ్యపరంగా సహాయం చేసాం. అంతర్జాతీయ మహిళా దినోత్సవాలను ఘనంగా నిర్వహించాము. బతుకమ్మ సంబరాలను, వనభోజనాలను, సంక్రాంతి ముగ్గుల పోటీలను, దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ సేవా రత్న, సేవా మిత్ర, ఉగాది పురస్కార్, సరోజినీ నాయుడు లైఫ్ టైం ఎచ్యుమెంట్ అవార్డ్స్ ఇవ్వడంతోపాటు మహిళలను అనేక రంగాలలో ప్రోత్సహిస్తూ కష్టనష్టాలలో ఆదుకునేది సఖి మహిళా మండలి. అంతర్జాతీయ మహిళా దినోత్సవాలకు ప్రతి మహిళకు మెమొంటో ఇస్తూ గౌరవంగా సత్కరించిన సఖి మహిళా మండలి అందరికీ ఆదర్శప్రాయం అని ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు.

# ముదిరాజ్ సంఘానికి ఎల్లప్పుడు తోడుగా ఉంటా.

**-సాయి నందన్ ముదిరాజ్.**

శేరిలింగంపల్లి, ఆగష్టు 08 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - ముదిరాజ్ సంఘం సభ్యులు సాయి నందన్ ముదిరాజ్ చేసే పనులను మెచ్చి అతన్ని శాలువాతో సత్కరించడం జరిగింది. పాపి రెడ్డి కాలనీ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆధ్వర్యంలో సంఘం యొక్క ఆశయాల గురించి సంఘం యొక్క లక్షయాలు గురించి వివరించి చెప్పి పండుగ సాయన్న గురించి అద్భుతంగా వర్ణించినందుకు తలారి రవి ముదిరాజ్ ఆధ్వర్యంలో సత్కరించడం జరిగింది సంగం యొక్క హఠాత్ మరణాలు వచ్చినప్పుడు సంఘం నుంచి వారికి తోచిన విధంగా సహాయం చేస్తున్నాము ప్రతి ఒక్కరికి సంఘం తరఫున మద్దతు ఉంటుందని సాయి నందన్ ముదిరాజ్ తెలిపారు.



# కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారికే జూబ్లిహిల్స్ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలి: గోపాలం విద్యా సాగర్

సోమాజిగూడ, ఆగస్టు 8(నిజం చెప్తాం): కమ్మ సామాజిక వర్గానికి సంబంధించిన అభ్యర్థులకు మాత్రమే జూబ్లిహిల్స్ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని గోపాలం విద్యా సాగర్ కమ్మ రాజకీయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడారు. శుక్రవారం రోజు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కమ్మ వారు విద్య, ఉద్యోగం, సేవ, రాజకీయ రంగంల్లో ముందున్నారు. 1982 లో ఎన్టీఆర్ పార్టీ పెట్టాక అందరిని ఆదారించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ లను ప్రోత్సహించారు. కానీ తెలంగాణ ఏర్పడిన తరువాత మాకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదు. బీఆర్ఎస్ పార్టీ గెలిచిన అభ్యర్థులకు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చింది. దాదాపు 35 నిమిజకర్గంలో మాకు గెలిచే అవకాశాలు ఉన్నాయి. బీసీ లకు 42% శాతం ఇస్తాం అంటున్నారు స్థానిక ఎన్నికలలో మేము అడ్డుపడం కాని మమ్మల్ని కూడా గుర్తించి మాకు తగ్గిన దగ్గర మాకు సీట్లు ఇవ్వండి. గెలుపు గుర్రులకు ఇవ్వండి, ఎక్కడ ఎవ్వరికి బలం వుందో అక్కడ వారికి టికెట్ ఇవ్వండి. మూడు పార్టీలకు మేము తెలియజేసేది ఒక్కటే జూబ్లిహిల్స్ లో 50 వేలకు పైగా ఓట్లు మా కమ్యూనిటీకి చెందినవే , ఇంతకు ముందు ఉన్న ఎమ్మెల్యే గోపినాథ్ కూడా మా




కమ్యూనిటీకి చెందిన వారే, జూబ్లిహిల్స్ ఎమ్మెల్యే టికెట్ కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారికి ఇచ్చినట్లయితే గెలిపించుకునే బాధ్యత మాది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాలం విద్యా సాగర్ రాష్ట్ర కమ్మ రాజకీయ వేదిక అధ్యక్షులు, అన్నే సత్యనారాయణ ఉపాధ్యక్షులు, నున్న రామకృష్ణ ఉపాధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, వి వి ఎస్ ఎన్ చౌదరి ఉపాధ్యక్షులు, బోడేపూడి మధుసూదన్ రావు జనరల్ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై అవగాహన సదస్సు

ఇచ్చోడ ఆగస్టు 08,(నిజం చెపుతాం న్యూస్ టుడే)ఇచ్చోడ మండల కేంద్రంలోని గెర్జం గ్రామంలో శుక్రవారం బెటర్ కాటన్ ప్రాజెక్ట్ %ఔఔఖీ% ఆధ్వర్యంలో సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బెటర్ కాటన్ ప్రాజెక్టు సభ్యులు మాట్లాడుతూ. రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకుండా సహజమైన పద్ధతులను ఉపయోగించి పంటలు పండించడమే సేంద్రియ పద్ధతి అని అన్నారు. ఈ పద్ధతి ద్వారా రైతులు తమ వ్యవసాయ ఖర్చులను తగ్గించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు స్వప్న, మోతిరామ్, రాజు, పృథ్వీరాజ్. రైతులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే చొరవతో షిరిడి సాయి నగర్ వాగు సమస్య పరిష్కారం

**- కదిలిన అధికారులు పాలకుల వైఫల్యంతో తొలగిన వాగు సమస్య**

కోదాడ, ఆగస్టు 08( నిజం చెపుతాం )పత్రికలలో వచ్చిన వాగు సమస్య కథనానికి ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి వెంటనే స్పందించి మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు ద్వారా సంబంధిత మున్సిపల్ అధికారులను పంపించితమ్మర వాగులో ఉన్న గుర్రపు డెక్కలు తొలగించడం జరిగింది మున్సిపల్ కమిషనర్ రమాదేవి వాగు పనులను సిబ్బందితో చేపట్టడం జరిగిందిఅదేవిధంగా వార్డు ప్రజలు రాత్రి కురిసిన భారీ వర్షానికి పెద్ద వరద ముప్పు తప్పిందని వెంటనే స్పందించి వాగు సమస్యను



పరిష్కరించినందుకు స్థానిక శాసన సభ్యురాలు ఉత్తం పద్మావతి రెడ్డి కి ఎర్నేని వెంకటరత్నం బాబులకు కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ కృష్ణవేణి ట్యాలెంట్ స్కూల్లో రక్షాబంధన్ వేడుకలు

జన్నారం,ఆగస్టు 08,(నిజం చెపుతాం న్యూస్) జన్నారం మండలంలోని శ్రీ కృష్ణవేణి ట్యాలెంట్ స్కూల్లో శుక్రవారం రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్నదమ్ముల బంధాన్ని ప్రతిబింబించే విధంగా విద్యార్థులు రాఖీలు కట్టి శుభాకాంక్షలు పంచుకున్నారు. ఈ వేడుకలు పాఠశాల ప్రాంగణంలో ఆనందోత్సాహాల మధ్య జరిగాయి. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ సతీష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సంప్రదాయాల పట్ల గౌరవం, మానవీయ విలువలు పెంపొందించేందుకు ఇటువంటి ఈ కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. రాఖీ పౌర్ణిమ విశిష్టతను వివరిస్తూ పిల్లలకు అర్థమయ్యే రీతిలో ఒక కథ రూపంలో వివరించి తెలియజేశారు. ద్రౌపది శ్రీకృష్ణుల అన్నా చెల్లెల అనుబంధం గురించి అత్యంత గొప్పగా ఇతిహాసాన్ని పిల్లలకు తెలియజేశాడు. శ్రీకృష్ణుడు శిశుపాలుడుని శిక్షించే క్రమంలో సుదర్శన చక్రాన్ని ప్రయోగించిన తర్వాత శ్రీకృష్ణుని చూపుడు వేలుకు రక్తం ధారగా కారుతుంది అది గమనించిన ద్రౌపది తన పట్టు చీరను చింపి శ్రీ కృష్ణుల వారికి కట్టు



కట్టిందట. దానికి కృతజ్ఞతగా ఎల్లవేళలా అండగా ఉంటానని శ్రీకృష్ణుడు ద్రౌపదికి హామీ ఇస్తారు అని అందుకు ప్రతిగా దుశ్శాసనుడి దురాగతం నుండి ఆమెను కాపాడుతాడు అని పిల్లలందరికీ వివరించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీల రిజర్వేషన్ల కోసం సిపిఎం దీక్ష నేతల అరెస్టులను ఖండించిన ఎం.ఏ. ఇక్బాల్

ఆలేరు ఆగస్టు 8 (నిజం చెపుతాం) భువనగిరి జిల్లా కేంద్రంలో బీసీలకు 42% రిజర్వేషన్ల కోసం సిపిఎం నేతలు చేపట్టిన దీక్షను పోలీసులు అడ్డుకోవడం,నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎంఏ.ఇక్బాల్ తీవ్రంగా ఖండించారు.అసెంబ్లీలో ఆమోదించిన 42% రిజర్వేషన్ల బిల్లును వెంటనే పార్లమెంటులో ఆమోదింపచేయాలని ఆయన డిమాండ్ చేశారు.జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్,రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ,బట్టుపల్లి అనురాధ



తదితరులను అరెస్టు చేసి దీక్షను భగ్నం చేయడం ప్రభుత్వం చిత్తశుద్ధిపై సందేహాలు రేకెత్తిస్తోందని అన్నారు.కాంగ్రెస్ నాయకులు ఫోటో సెషన్లకే పరిమితం కాకుండా,నిజమైన చిత్తశుద్ధి ఉంటే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రంపై ఒత్తిడి తేవాలని సూచించారు.కేవలం నినాదాలతో ఆగిపోతే,భవిష్యత్తులో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మోరిగాడి రమేష్,వడ్డేమాన్ బాలరాజు,తాళ్లపల్లి గణేష్,గనగాని మల్లేష్,బొబ్బిలి యాదగిరి,చిన్న రాజేష్,కాసుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి దినోత్సవం విజయవంతం చేయండి

బోథ్ ఆగస్టు 08,(నిజం చెపుతాం న్యూస్ టుడే) బోథ్ మండల కేంద్రం లోని శనివారం కొమురం భీమ్ విగ్రహం వద్ద జరుపుకునే ప్రపంచం ఆదివాసీ దినోత్సవమునకు బోథ్ సిఐ వెంకటేశ్వర్లు, యస్ ఐ శ్రీ సాయి మరియు తహసీల్దార్ సుభాష్ చంద్ర , ఎంపీడీవోరమేష్ , మాజీ జడ్పీటీసీ డాక్టర్ సంధ్యారాణి డాక్టర్ ప్రసాద్ %ు% ఈఓ అంజయ్య , మార్కెట్ ఛైర్మన్ బొడ్డు గంగారెడ్డి గార్లను ఆహ్వాణించడం జరిగింది .ఈ కార్యక్రమం లో రాజ్గోండ్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు పంద్రం శంకర్ డివిజన్ అధ్యక్షులు దుర్వ విశ్వశ్వర్ రావు మండల అధ్యక్షులు కనక అమృత్ రావు తొడసం గోపాల్ రాజ్ గోండ్ ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షులు తొడసం భూమన్న గౌరవ అధ్యక్షులు మండడి సంబు జనరల్ సెక్రటరీ



మండడి నాగోరావ్ కోవా వెంకట్ రావు,శేఖన్న విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నేతలు

ఇచ్చోడ ఆగస్టు 08,(నిజం చెపుతాం న్యూస్ టుడే) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ ఆడే గజేందర్ శుక్రవారం ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. అదిలాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ మల్లెపూల నరసయ్యకు



పదవి విప్పించినందుకు గాను సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బోథ్ నియోజకవర్గంలో ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలు, తాజా రాజకీయాలను సీఎంతో మాట్లాడుతూ చర్చించినట్లు ఆడే గజేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులున్నారు.

# ఘనంగా జన్మదిన వేడుకలు...

ఇల్లంతకుంట ఆగస్టు 8(నిజం చెపుతాం)ఇల్లంతకుంట మండల సీనియర్ పాత్రికేయులు సలీం జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసుల వెంకటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంతగిరి వినయ్ కుమార్, మైనార్టీ అధ్యక్షులు జమాల్, ఫిషరీస్ చైర్మన్ జెట్టి మల్లేశం ముదిరాజ్, ఎస్ సి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బడుగు లింగం,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాసుపాక రమేష్ పాల్గొన్నారు



# 'వాగ్దేవి'లో రాఖీ పౌర్ణమి సంబరాలు





చందుర్తి ఆగస్టు 8(నిజం న్యూస్): చందుర్తి మండల కేంద్రం జోగాపూర్ గ్రామం వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు రాఖీ పండగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. రక్షాబంధన్ పండగ సోదర సోదరీమణుల అనుబంధానికి చిహ్నం. ఈ పండగ రోజున సోదరి తన సోదరుడికి రాఖీ కట్టి అతడి క్షేమాన్ని కోరుకుంటుంది. రాఖీ అనగా రక్షణ బంధం, ఇది అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్లు జరుపుకునే మహోత్తరమైన పండుగ, చెల్లి తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు రక్షణ బంధం కడుతుంది. అన్నా చెల్లెలు లేదా అక్క తమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు. అన్నకు గాని తమ్మునికి గాని ప్రేమ సూచకంగా సోదరి కట్టే రాఖి అని పిలిచే ఒక పట్టి ని కట్టడం ఈ పండగ ప్రాధాన్య విశేషం. ఈ విధంగా రాఖీ పండగ ప్రత్యేకత గురించి విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల సిబ్బంది చెబుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాజూరి సద్గుణ చారి మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ 15వ హాకీ ఇండియా జూనియర్ మహిళ జాతీయ ఛాంపియన్ షిప్ -2025



కాకినాడ, ఆగస్టు 8 (నిజం ప్రతినిధి): ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ 15వ హాకీ ఇండియా జూనియర్ మహిళ జాతీయ ఛాంపియన్ షిప్ -2025 లో భాగంగా గురువారం కాకినాడ క్రీడా మైదానంలోని ఆస్ట్రోటర్ఫ్ హాకీ ఫీల్డ్ లోని నాలుగు మ్యాచులు జరిగాయి. గురువారం జరిగిన మ్యాచులకు కాకినాడ మెడికోవర్ సెంటర్ హెడ్ ఎం. సుధాకర్ రావు ముఖ్య అతిథులుగా హాజరై మ్యాచులను వీక్షించారు పంజాబ్ వెర్సెస్ చండీగర్ జట్ల మధ్య జరిగిన మ్యాచు 1-1 తో డ్రాగ ముగిసింది. బెంగాల్ వెర్సెస్ ఉత్తర ప్రదేశ్ జట్ల మధ్య జరిగిన మ్యాచు 1-1తో డ్రాగ ముగిసింది. కర్ణాటక వెర్సెస్ చతిస్గడ్ జట్ల మధ్య జరిగిన మ్యాచు 6-1తో చతిస్గడ్ విజయం సాధించింది. ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ వెర్సెస్ మహారాష్ట్ర జట్ల మధ్య జరిగిన మ్యాచులో మహారాష్ట్ర5-1తో విజయం సాధించింది. కోటర్ ఫైనల్ మ్యాచ్లు వివరాలు,కోటర్ ఫైనల్ 1. హర్యానా వెర్సెస్ ఒడిస్సా, 2. మధ్యప్రదేశ్ వెర్సెస్ చతిస్గడ్, 3. జార ండ్ వెర్సెస్ పంజాబ్, 4. మహారాష్ట్ర వెర్సెస్ ఉత్తర ప్రదేశ్ జట్ల మధ్య ఆగస్టు 9న జరగనున్నాయి. రాష్ట్ర హాకీ సంఘ కార్యదర్శి హర్షవర్ధన్, సంయుక్త కార్యదర్శి వి.రవిరాజు, కోశాధికారి పి.తామస్ పీటర్, భవాని శంకర్ మ్యాచ్లను పర్యవేక్షించారు.

# స్కూల్ ఆటోలు.. పిల్లల భద్రతే ప్రథమ కర్తవ్యం

**- చందుర్తి పోలీసుల ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు అవగాహన..**



చందుర్తి ఆగస్టు 8(నిజం న్యూస్):చందుర్తి మండల కేంద్రంలో ఆటో మరియు ట్రాలీ డ్రైవర్లకు శుక్రవారం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ముఖ్యంగా స్కూల్ ఆటోలు, వాటిలో ప్రయాణించే విద్యార్థుల భద్రత, మోటార్ వెహికిల్స్ చట్టంలోని నిబంధనలు, అధిక లోడ్ మరియు అధిక ప్రయాణికులను ఎక్కించడంపై ఉన్న నిషేధం గురించి సవివరంగా వివరించారు. ప్రమాదాలను నివారించడానికి పాటించాల్సిన జాగ్రత్తలు, డ్రైవింగ్‌లో అప్రమత్తత అవసరం, వాహనాల ఫిట్‌నెస్ సర్టిఫికేట్, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ వంటి పత్రాలు ఎప్పుడూ సిద్ధంగా ఉంచుకోవాలని డ్రైవర్లకు సూచించారు. అదేవిధంగా స్కూల్ ఆటోలలో విద్యార్థుల సంఖ్యను పరిమితి కంటే ఎక్కువగా ఎక్కించరాదని, ప్రయాణంలో ఎటువంటి అజాగ్రత్త కలిగిన ప్రాణాలకు ముప్పు కలిగించవచ్చని హెచ్చరించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, చిన్నారుల ప్రాణ భద్రత విషయంలో ఎటువంటి రాజీ ఉండదు. మీ జాగ్రత్త ఒక కుటుంబాన్ని సంతోషంగా ఉంచుతుంది అన్నారు..ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ, "ఓవర్‌లోడింగ్, అధిక వేగం వలన జరిగే ప్రమాదాలు క్షణాల్లో ప్రాణాలు తీస్తాయి. కాబట్టి నియమాలు కచ్చితంగా పాటించాలి" అని డ్రైవర్లకు తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక పోలీసులు, ఆటో యూనియన్ ప్రతినిధులు, ఆటో డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పోలీసులు డ్రైవర్లకు అవగాహన కల్పించి తప్పక నియమాలను పాటించమని తెలియజేశారు..

# అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపుల సీజ్

**-ఇసుక అక్రమ రవాణా చేసే కఠిన చర్యలు తహసీల్దార్ అనిత**



రాజపేట,ఆగస్టు 8(నిజంచెపుతాం)అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులను రాజపేట తహసీల్దార్ అనిత సీజ్ చేశారు. మండలంలోని రఘునాథపురం శివారు రామలింగేశ్వర స్వామిగుట్ట సమీపంలో గుర్తు తెలియని వ్యక్తులు అనుమతి లేకుండా అక్రమంగా సుమారు 25 ట్రాక్టర్ల రెండు ఇసుకను డంపులను నిల్వ చేశారు. ఇసుక డంపుల అక్రమ నిలువలపై సమాచారం అందుకున్న తహసీల్దార్ అనిత ఇసుక డంపుల నిల్వ చేసిన ప్రదేశానికి వెళ్లి పరిశీలించారు. చేశారు.ఎం ఆర్ ఐ రమేష్ పంచనామా చేసి నిల్వ ఉంచిన రెండు ఇసుక డంపులను సీజ్ చేశారు.ఈ సందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ అక్రమంగా ఇసుక రవాణా చేసిన నిల్వ ఉంచిన వాల్టా చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ఇసుక అనుమతి కొరకు ఇంటి నిర్మాణం చేపట్టే లబ్ది దారులు మాత్రమే వచ్చి అనుమతి తీసుకోవాలని,ట్రాక్టర్ యజమానులు మరియు దళారులను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ ఐ నరసింహులు,హెడ్ కానిస్టేబుల్ యాదయ్య తదితరులున్నారు.

# తిరుపతిలో భూమన అనుచరులు దళిత యువకుడిపై చేసిన దాడిని ఖండించిన తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఆగస్టు 8 :7 కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ మాట్లాడుతూ %-% కలియుగ వేంకటేశ్వర స్వామి కొలువైన పవిత్రమైన తిరుమల తిరుపతిలో, భూమన కరుణాకర్ రెడ్డి కుటుంబం ఆధ్వర్యంలో వైసీపీ అనుచరులు ఒక దళిత యువకుడిపై జరిపిన క్రూరమైన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఈ ఘటన దళిత సమాజంపై వైసీపీ నాయకత్వం చూపిస్తున్న దమనకాండకు నిదర్శనం. తిరుపతిలో భూమన కుమారుడు అభియన్ రెడ్డి కార్యాలయంలో వైసీపీ రౌడీలు ఒక దళిత యువకుడిని బంధించి, స్పృహ కోల్పోయే వరకు దారుణంగా కొట్టారు. ఈ ఘటనను వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తూ బాధితులను మరింత భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు పుణ్యక్షేత్రమైన తిరుపతిని అపవిత్రం చేయడమే కాకుండా, భూమన కరుణాకర్ రెడ్డి రౌడీయిజం సమాజంలో భయాందోళనలు సృష్టిస్తున్న స్పష్టమైన ఆధారం. తెల్లారితే రౌడీయిజం చేయడం, తర్వాత ప్రెస్‌మీట్లు పెట్టి శుద్ధపూస స్టేట్‌మెంట్‌లు ఇవ్వడం %-% ఇదే భూమన నైజం. తిరుమల పవిత్రతను దెబ్బతీసే కుట్ర నిత్యం కొనసాగుతుంది. వైసీపీ ఒక దళిత వ్యతిరేక పార్టీ. అధికారంలో ఉన్నప్పుడు కూడా దళితులపై దమనకాండ కొనసాగించారు. అధికారం కోల్పోయిన తర్వాత కూడా అదే తీరు కొనసాగిస్తున్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. భూమన లాంటి వారి రౌడీయిజం, అక్రమాలను సహించే ప్రసక్తే లేదు. కూటమి ప్రభుత్వం ఎవరినీ వదిలిపెట్టదు. న్యాయం జరిగేలా కఠిన చర్యలు తీసుకుంటుంది. తిరుమల పవిత్రతను కాపాడడంలో, సమాజంలో శాంతి భద్రతలను నెలకొల్పడంలో అన్ని విధాలా కృషి చేస్తుంది. ఈ కిరాతకానికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని, బాధితులకు న్యాయం జరిగేలా చూస్తాము.

# ఫెరల్ ఇన్ఫినిటీలో ముందస్తు రక్షా బంధన్ వేడుకలు..




హుజూర్ నగర్,ఆగస్టు08,(నిజం చెపుతాం) పట్టణంలోని ఫెరల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ పాఠశాలలో రాఖీ పండుగ వేడుకలు ముందస్తుగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల లోని విద్యార్థినిలతో విద్యార్థులకు రాఖీలు కట్టించారు.అనంతరం పాఠశాల ఎస్ఓ డిసి ప్రకాష్ ,ప్రిన్సిపాల్ మురుగన్ లు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరు ప్రతి విద్యార్థినిల పట్ల సోదర భావాన్ని కలిగి ఉండాలని అన్నారు.విద్యార్థులకు చదువు తో పాటు కుటుంబ ప్రేమానురాగాలు, బాధ్యతలు కూడా తెలియలన్నారు.రాఖీ ఒక పండగ కాదని తమ అక్కా ,చెల్లెల్ల పట్ల సోదరులకు ఉండే బాధ్యత, గౌరవం అని తెలిపారు. విద్యార్థులు అన్నా ,చెల్లెల అనుబంధాన్ని తెలియజేసే పాటలతో నృత్య ప్రదర్శనలు నిర్వహించి అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సైదులు ,హరీష్, నాగబాబు, రవి కుమార్, చరణ్, ముంతాజ్ ,నిషా ,కావేరి ,ఝాన్సీ, జ్యోతి, అనూష, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భవననిర్మాణ కార్మిక సంఘం 2వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**- సంక్షేమ పథకాల సాధనకై పోరాటాలకు సిద్ధపడమని కార్మికులకు పిలుపు.**



కాకినాడ, ఆగస్టు 8 (నిజం ప్రతినిధి): భవననిర్మాణ కార్మిక సంఘం కాకినాడ జిల్లా రెండవ మహాసభలు సెప్టెంబర్ 31, అక్టోబర్ 1 తేదీలలో జగ్గంపేటలో జరుగుతున్నాయని ఏపీ బిల్డింగ్ %డ% అదర్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుభంద జిల్లా అధ్యక్ష, కార్యదర్సులు నిట్ల శ్రీను, రొంగల ఈశ్వరరావు పేర్కొన్నారు. ఈ సందర్బంగా జరిగిన జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం అనంతరం గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు చెక్క రాజ్ కుమార్ మాట్లాడుతూ2021లో అప్పటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 1214 మేమో ద్వారా భవన నిర్మాణ కార్మికులకు ఉపయోగపడే సంక్షేమ పథకాలను నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు జరిచేసిందన్నారు. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న పవన్ కళ్యాణ్, చంద్రబాబు జగన్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ కార్మికుల పోరాటాల్లో పాల్గొని అధికారంలోకి రాగానే అన్ని తిరిగి ప్రారంభిస్తానని మేనిఫెస్టోలో పేర్కొన్నారని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తికావొస్తున్నా నేటికి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు అమలుచేయకుండా తాత్సారం చేస్తున్నారని విమర్శించారు. పైగా కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వ ఖజానా నుండి ఒక్క రూపాయి ఖర్చు లేకపోయినా, కార్మికులు దాచుకున్న సొమ్ము 3వేల కోట్లు బోర్డులో మూలుగుతున్నా కూటమి ప్రభుత్వం గాని నాయకులు గాని స్పందించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సహనాన్ని పరీక్షించే కాలం ముగిసిపోయిందని, ఇక పోరాటాలకు కార్మికులను సిద్ధం చేయడం కోసమే ఈ జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నామని, పెద్ద మెస్త్రీలు, కార్మికుల శ్రేయస్సుకోరే పెద్దలు ఆర్థిక, హార్దిక సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేసారు ఈ కార్యక్రమంలో బోరా సత్తిబాబు, కొల్లి సత్తిబాబు,వానపల్లి శివ, ఆకుల సత్యన్నారాయణ, మెడిశెట్టి వెంకట రమణ, రాము, కుంచె చిన్న,కండి బాబి,కెంగం బుజ్జి,చంద్రమళ్ల పద్మ తదితరులు పాల్గొన్నారు.

# వైస్ చైర్మన్ అయోధ్య గారి సేవలు మరువలేనివీ

**- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ అయోధ్య గారి సేవలు మరువలేనిది**

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశంలో జిల్లా కార్యదర్శి బి విజయ సారధి**




మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్, ఆగస్టు, 08( నిజం చెప్తా%శీ% న్యూస్)నేడు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహబూబాద్ జిల్లా కార్యవర్గ సమావేశం స్థానిక వీరభవన్ లో నెల్లూరి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది ఇటీవల రోడ్డు ప్రమాదం లో మరణించిన కొత్తగూడెం జిల్లా మణుగూరు రామానుజవరం కు చెందిన బొల్లోజు అయోధ్య చారి ఘనంగా నివాళులు అర్పించి అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఉమ్మడి ఖమ్మం జిల్లాకు మరియు కొత్తగూడెం జిల్లాకు ఎనలేని పోరాటాలు పాల్గొని ప్రజల పక్షాన పని చేశాడు అన్నారు ఉమ్మడి ఖమ్మం జిల్లా జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గా ఎన్నికై ప్రజాప్రతినిధిగా కూడా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశాడు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికై అనేక ప్రజా సమస్యలపై పోరాటం చేశాడన్నాడు 40 సంవత్సరాల ఉద్యమ ప్రస్థానంలో తెలంగాణ ఉద్యమం మరియు అనేక భూ పోరాట ఉద్యమాలు ఇంటి స్థలాల ఉ ద్యమాలు ప్రజా సమస్యల ఉద్యమాలలో తనదైన శైలిలో ప్రజల పక్షాన పోరాటం చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా మిగిలిపోయాడు అన్నారు అటువంటి అయోధ్య చారి గారు ప్రమాదవశాత్తు మరణించడం సిపిఐ రాష్ట్ర పార్టీకి తీరని లోటని ముఖ్యంగా కొత్తగూడెం జిల్లాకు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ప్రజా ఉద్యమానికి తీరని లోటని బి విజయ సారధి అన్నారు ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు బి అజయ్ సారధి రెడ్డి నల్లు సుధాకర్ రెడ్డి నెల్లూరు నాగేశ్వరరావు పెరుగు కుమార్ చింతకుంట్ల వెంకన్న మామిండ్ల సాంబలక్ష్మి కట్లోజు పాండురంగ చారి వరి పెల్లి వెంకన్న పాల్గొన్నారు.

# వరలక్ష్మి వ్రత పూజలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్పర్సన్ లక్ష్మీ రవీందర్





జడ్చర్ల ఆగస్టు8, (నిజం చెపుతాం జిల్లా మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కొడ్గల్ యాదయ్య వారి సతీమణి పారిజాత స్వగృహమున శ్రావణ మాసం శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రత పూజలోలి పాల్గొన్న జడ్చర్లలి మున్సిపల్ మాజీ చైర్పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్ , సింగిల్ విండో చైర్మన్ పాలెం సుదర్శన్ గౌడ్ ,కౌన్సిలర్స్ ఉమాశంకర్ గౌడ్ , జ్యోతి కృష్ణా రెడ్డి . మూడా మాజీ డైరెక్టర్స్ ఇంత్యాజ్ ఖాన్ , శ్రీకాంత్ , సర్పంచుల సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి ప్రణిల్ చందర్ , బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు రఘుపతి రెడ్డి , నాయకులు శంకర్ నాయక్ , కరాటే శ్రీను , గుండు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడి సొంతింటి కలను నెరవేరుస్తాం

**- జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్**



ఆగస్టు 8 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధి జూలురుపాడు వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి ఆశీస్సులతో ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండల పరిధిలోని శంభుని గూడెం మరియు గాంధీనగర్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఆహ్వానం మెరుకు శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ కి శాలువాలతో ఘనంగా సత్కరించి ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలు మరియు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి ఇందిరమ్మ భవన నూతన నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్క పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, అదేవిధంగా మండల వ్యాప్తంగా ఉన్నటువంటి ఏ గ్రామంలోనూ పూరి గుడిసె లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు ఇప్పటికే అనేక పథకాలు ప్రవేశపెట్టామని ముందు అనేక పథకాలతో ఇందిరమ్మ రాజ్యం కలకలలాడబోతుందని హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కొరస రమేష్ ఉ సికెల వెంకటేశ్వర్లు మాలోతు నరేష్ మల్కం వీరభద్రం అనంతరం గ్రామ మాజీ సర్పంచ్ ఈశాల వెంకటేశ్వర్లు తాటి అరుణ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిపథ్, ఎన్.ఎస్.సి.జి.డి పరీక్షల్లో పాసైన జిల్లా అభ్యర్థులకు ఉచిత గ్రౌండ్ శిక్షణ

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**




రామగుండం ఆగస్టు 8, (నిజం న్యూస్)అగ్నిపథ్, ఎన్.ఎస్.సి.జి.డి పరీక్షల్లో పాసైన జిల్లా అభ్యర్థులకు ఉచిత గ్రౌండ్ శిక్షణ అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో అగ్నిపథ్ , ఎస్ ఎస్ సి జి డి ఎగ్జామ్ పాస్ అయిన అభ్యర్థులకు ఆగస్టు 10 నుండి ఉచిత గ్రౌండ్ శిక్షణ ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ శిక్షణలో భాగంగా అభ్యర్థులకు ఉచిత భోజనం,వసతి సౌకర్యాలు కల్పిస్తామని,45 రోజులపాటు శిక్షణ ఉంటుందని అన్నారు. అగ్నిపథ్ అభ్యర్థులకు 1600 మీటర్ల పరుగు పందానికి,ఎస్ ఎస్ సి జిడి అభ్యర్థులకు 5 కిలోమీటర్ల పరుగు పందానికి సంబంధించిన శిక్షణ ఉంటుందని,ఈ శిక్షణ తీసుకున్న అభ్యర్థులు ఆర్మీ ఎస్ ఎస్ సి జి డి ఫిజికల్ టెస్ట్ లో పాసై మిలిటరీ పారామిలిటరీ ఫోర్సెస్ లోకి వెళ్లాలనేది లక్ష్యమని,ఈ శిక్షణ జిల్లాకు చెందిన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని మరిన్ని వివరాలకు 9949725997, 8333044460 నెంబర్ లో నందు సంప్రదించాలని, కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ములుగు జిల్లా టీఎంజీవి యూనియన్ ఆధ్వర్యంలో రాఖి పండుగ వేడుకలు.




ఏటూరునాగారం(ములుగు) ఆగస్టు8 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: ములుగు జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ భవన్ లో రాఖీ పండుగ వేడుకలను అధ్యక్షులు పోలు రాజు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా ఉద్యోగులు అందరూ పాల్గొని రాఖీ లను కట్టడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు పోలు రాజు మాట్లాడుతూ మహిళా ఉద్యోగులందరికీ అనునిత్యం దగ్గరగా ఉంటూ వారి యొక్క సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, వైస్ ప్రెసిడెంట్ కె.సరిత, జాయింట్ సెక్రెటరీ పి .శ్రీవాణి, అంగన్వాడి అధ్యక్షురాలు ఎనగందుల సునీత ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ అధ్యక్షులు గుగులోతు రమేష్, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ఫోరమ్ అధ్యక్షులు కోర్ర శంకర్, గుణ తేజస్విని దేవి, హర్ష, సునీల్, పద్మ, మొదలగువారు ఈ వేడుకలలో పాల్గొన్నారు.

## వర్షం పడితే రాకపోకలు బంద్ అవుతున్నాయి



జడ్చర్ల ఆగస్ట్8, (నిజం చెపుతాం) జడ్చర్ల లోని రాజీవ్ నగర్ కాలనీ లో వర్షం పడితే లోతట్టు ప్రాంతం కావడంతో హను మాన్ ఆలయం దాటాక వర్షం నిరుపోవడానికి కాల్వలేక పై నుంచి వచ్చే నీళ్లు రోడ్డుపై నిలి చి రాకపో కలు బంద్ అవుతున్నాయి. వర్షం వచ్చిన ప్రతిసారి మా పరిస్థితి ఇబ్బందిగా మారుతుంది. రోడ్డుపై మురుగు, వరదనీరు నిలిచి దుర్వాసన వస్తుంది. దోమలు బాగా పెరుగుతున్నాయి. అంటువ్యా ధులు వస్తాయన్న భయం వెంటాడుతుంది. కాల్వ నిర్మిస్తే సమస్య తీరుతుంది. అలాగే మా కాలనీలో దోమలు రాకుండా ఫాగ్ చేయిస్తే దోమలు కుట్టకుండా డెంగ్యూ అనే వ్యాధి రాకుండా ఉంటుందని కాలనీవాసులు తెలియజేస్తున్నారు

# రాఖీ పౌర్ణమి విశిష్టత మరియు చరిత్ర

**- అక్కా తమ్ముడు అన్నా చెల్లెలు అనుబంధానికి కుటుంబ అన్యోన్యతకు ప్రతీక**




ఆగస్ట్ 8 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధి మన హిందు సాంప్రదాయం ప్రకారం,శ్రావణమాసంలో రాఖీ-పౌర్ణమి జరుపుకుంటారు ఉత్తర భారదేశంలో రాఖీ-పౌర్ణమిని "రక్షాబంధన్ "గా పేర్కొంటారు సోదరి తన సోదరుడికి పూర్తి సంవత్సరం అతడు చేసే ప్రతి మంచి పనిలో విజయం చేకూరాలని అక్కచెల్లెలు అన్నయ్యకు రాఖీ కడుతుంది రాఖీ కట్టిన సోదరికి జీవితాంతం నేను నీకు రక్షణగా ఉంటానని సోదరుడు సోదరికి ఇచ్చే భరోసాగా భావించే పండుగ ఇది....శ్రావణమాసంలో వచ్చే పూర్ణిమను"శ్రావణ పూర్ణిమ" లేక"జంధ్యాల పూర్ణిమ" అంటారు దీన్నే"రాఖీ "లేక "రక్షాబంధన్" పండుగగా కూడా పిలుస్తూ ఉంటారు అన్నాచెల్లెళ్ళు లేదా అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు ఈ విధంగా కాలక్రమంలో "రక్షాబంధన్ లేక రాఖీ" పండుగగా ప్రాచుర్యం పొందిన"శ్రావణ పూర్ణిమ "నాడు ఈ దిగువ మంత్రాన్ని పఠిస్తూ సోదరి సోదరునకు, భార్య భర్తకు ఈ రక్షాబంధన కడుతూ వుంటారు పూర్వం యుద్ధానికి వెళ్ళే వీరునికి విజయం ప్రాప్తించాలని ఆశిస్తూ ఈ రక్షాబంధనను కట్టే వారని పురాణాలు చెబుతున్నాయి

### రాఖీ వెనుక ఎంత చరిత్ర ఉందో తెలుసుకోగలరు....

### దేవేంద్రుడు వృతాసురుడనే రాక్షసునితో యుద్ధం...

పూర్వం దేవతలకు, రాక్షసులకు మధ్య పుష్కరకాలం యుద్ధం సాగింది యుద్ధంలో ఓడిపోయిన దేవతల రాజు దేవేంద్రుడు నిర్వీర్యుడై,తన పరివారమంతటినీ కూడగట్టుకొని అమరావతిలో తలదాచుకుంటాడు భర్త నిస్సహాయతను చూసిన ఇంద్రాణి తరుణోపాయం ఆలోచిస్తుంది రాక్షస రాజు అమరావతిని దిగ్బంధనం చేస్తున్నాడని తెలుసుకొని భర్త దేవేంద్రుడికి సమరం చేయడానికి ఉత్సాహాన్ని కల్పిస్తుంది సరిగ్గా ఆ రోజు "శ్రావణ పౌర్ణమి" కావడంతో పార్వతీ పరమేశ్వరులను, లక్ష్మీనారాయణులను పూజించి రక్షను దేవేంద్రుడి చేతికి కడుతుంది అది గమనించిన దేవతలందరూ వారు పూజించిన రక్షలను తీసుకువచ్చి ఇంద్రుడికి కట్టి పంపుతారు సమరంలో గెలిచిన ఇంద్రుడు తిరిగి త్రిలోక ఆధిపత్యాన్ని పొందుతాడు శచీదేవి ప్రారంభించిన ఆ రక్షాబంధనం నేడు"రాఖీ పండుగ"గా ఆచారమైందని పురాణాలు చెబుతున్నాయి

### ద్రౌపది, శ్రీకృష్ణుని బంధం...

ఇతిహాసాల ప్రకారం చూస్తే ద్రౌపది,శ్రీకృష్ణుడికి అన్నా చెల్లెల అనుబంధం అత్యంత గొప్ప అనుబంధంగా కనిపిస్తుంది శిశుపాలుడిని శిక్షించే క్రమంలో సుదర్శన చక్రాన్ని ప్రయోగించిన కృష్ణుని చూపుడు వేలుకు రక్తం ధారగా కారుతుండట అది గమనించిన ద్రౌపది తన పట్టు చీర కొంగు చింపి వేలికి కట్టు కట్టిందట దానికి కృతజ్ఞతగా ఎల్లవేళలా అండగా ఉంటానని శ్రీకృష్ణుడు ద్రౌపదికి హామీ ఇస్తాడు అందుకు ప్రతిగా దుశ్శాసనుడి దురాగతం నుండి ఆమెను కాపాడుతాడు

### మహావిష్ణువు, బలిచక్రవర్తి...

ఓసారి రాక్షస రాజైన బలి చక్రవర్తి భూమిని ఆక్రమిస్తాడు దానవుల నుంచి మనుషులను కాపాడటానికి విష్ణుమూర్తి వైకుంఠాన్ని,లక్ష్మీదేవిని వదిలి భూమి మీదకి వస్తాడు అప్పుడు లక్ష్మీదేవి ఒక బ్రాహ్మణ యువతి రూపంలో రాక్షస రాజైన బలి చక్రవర్తి దగ్గరికి వెళుతుంది శ్రావణపౌర్ణమి రోజు బలి చక్రవర్తికి పవిత్రదారాన్ని చేతికి కట్టి,తానెవరో చెపుతుంది తన భర్తని ఎలాగైనా తిరిగి వైకుంఠానికి పంపించాలని కోరుతుంది అప్పుడు బలి ఆమె కోసం తన రాజ్యాన్ని వదిలి,మనుషులకు విముక్తి కలిగిస్తాడు విష్ణుమూర్తిని వైకుంఠానికి వెళ్లమని కోరతాడు

### అలెగ్జాండర్ భార్య, పురుషోత్తముడి కథ....

చరిత్రపుటల్లో అలెగ్జాండర్ భార్య'రోక్సానా'తక్షశిల రాజు పురుషోత్తముడిని తన సోదరుడిగా భావించి రాఖీ కడుతుంది జగజ్జేతగా మారాలనే తపనతో గ్రీకు యువరాజు అలెగ్జాండర్ క్రీస్తు పూర్వం 326లో భారత దేశంపై దండెత్తుతాడు ఆ క్రమంలో బాక్ట్రియా (నేటి ఆఫ్ఘనిస్థాన్)కు చెందిన యువరాణి రోక్సానాను వివాహం చేసుకుంటాడు ఆమె వివాహ సంబంధాన్ని ఉపయోగించుకుని మధ్య ఆసియా దేశాలను, ముఖ్యంగా జీలం,చీనాబ్ నదుల మధ్య ఉన్న రాజ్యాలను జయించాలని అలెగ్జాండర్ ఆలోచన అలెగ్జాండర్ యుద్ధం ప్రకటిస్తాడు పురుషోత్తముడి శత్రు రాజు అంబి, అలెగ్జాండర్‌ను భారతదేశంపై దండెత్తాలని ఆహ్వానిస్తాడు పురుషోత్తముడు యుద్ధానికి సిద్ధమవుతాడు అయితే అలెగ్జాండర్ భార్య రోక్సానా పురుషోత్తముడిని తన అన్నలా భావించి రాఖీ కడుతుంది తన సోదరుడిని చంపవద్దని తన భర్త అయిన అలెగ్జాండర్‌ను కోరుతుంది దీంతో అలెగ్జాండర్ యుద్ధం విరమించుకుంటాడుఇలా ఎన్నో కథలు గాధలు ఈ రాఖీ పండుగ గురించి చెప్పుకుంటారు ఇది ఒక నమ్మకము తోనూ ప్రేమతోనూ అనుబంధముతోనూ కూడుకున్న ఆచారముఆ ఆచారమే ప్రస్తుతం రాఖీ పౌర్ణమిగా,రక్షాబంధన్ గా యావత్ భారత దేశపు ప్రజలు అందరూ జరుపుకొంటున్నారూ

# దండేపల్లి పోలీస్ స్టేషన్ సందర్శించిన సిపి



రామగుండం ఆగస్టు 8,(నిజం న్యూస్)బాధితులకు సత్వర న్యాయం జరుగుతుంది అనే నమ్మకం,భరోసా కల్పించాలి: మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్.రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ దండేపల్లి పోలీస్ స్టేషన్ ను మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్ ఐపిఎస్., జోన్ పోలీస్ స్టేషన్ ల విజిట్ లో భాగంగా సందర్శించారు.పోలీస్ స్టేషన్ చేరుకున్న డీసీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సెంటర్ సందర్శించి పిటిషన్ లను వాటి రికార్డ్ లను తనిఖీ చేశారు.సిబ్బంది పనితీరు,నమోదు చేయబడిన కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్,ప్రజలతో, ఫిర్యాదుదారులతో ఎలా ప్రవర్తిస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ రికార్డ్స్ తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిధి బౌగోలిక పరిస్థితులు,లా అండ్ ఆర్డర్ ఇష్యూస్, గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే తదితర అంశాలను ఎస్ఐ ని అడిగి తెలుసుకున్నారు. డిసీపీ పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు,వారు చేస్తున్న విధులు,పని తీరు,వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పిర్యాదుల విషయం లో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని, గంజాయి,మత్తు పదార్థాల,పిడియస్ రైస్,గుడుంబా సరఫరా,విక్రయం,అక్రమ రవాణా,సేవించడం వంటి వాటిపై,అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని,చట్టం వ్యతిరేకమైన కార్యకలా పాల్పడే వారిపై కేసులు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో.. మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్,దండేపల్లి ఎస్ ఐ తైసినద్దీన్ ఉన్నారు.

# అర్జీ వన్ లో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల సమస్యలను పరిష్కరించండి





రామగుండం ఆగస్టు 8, (నిజం న్యూస్) జి.ఎం.కు సమస్యల పై వినతి పత్రం ఇచ్చిన ఏఐటియుసి నాయకులు. సింగరేణి ఆర్జీ వన్ ఏరియాలో ప్రైవేటు సెక్యూరిటీ గార్డుల సమస్యలను పరిష్కరించాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆద్వర్యంలో..శుక్రవారం ఆర్జీ వన్ జనరల్ మేనేజర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మరియు సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి రామగుండం రీజియన్ అధ్యక్షులు మడ్డి ఎల్లా గౌడ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ వన్ అధ్యక్షులు ఎం.ఎ.గౌస్ తో కలిసి వినతి పత్రం ఇచ్చిన అనంతరం ఆయన మాట్లాడుతూ... ఆర్జీ వన్ లో పని చేస్తున్న ప్రైవేటు సెక్యూరిటీ గార్డుల ప్రధాన సమస్యలు పరిష్కారం కాక వారు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ముఖ్యంగా సెక్యూరిటీ గార్డులకు ప్రతినెల 1వ తేదీ నుండి,7వ తేదీ లోపు.. జీతాలు ఇవ్వాలని, ప్రతి సెక్యూరిటీ గార్డు కు నెలకు 26 మస్టర్లు ఇవ్వాలని, పోస్టింగ్ ల దగ్గర సరైన సదుపాయాలను ఏర్పాటు చేయాలని,యూనిఫాం బ్లూ కలర్ ను తొలగించి కాకి కలర్ ను ఇప్పించి ఎస్సిసిఎల్ కంపెనీ హుందాతనాన్ని కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని, సంవత్సరానికి మూడు జతల యూనిఫాం డ్రస్సులు ఇవ్వాలని,రెండు జతల బూట్లు ఇవ్వాలని,రేయిన్ కోట్లు,చలికాలం జర్కిన్లు ఇవ్వాలని,టార్చ్ లైట్లు,లాఠీలు,విజిల్ తదితర సామాగ్రిని అందించాలని, సిఎంపిఎఫ్ చిట్టీలు గత ఏడు సంవత్సరాలుగా ఇవ్వడం లేదని,అనగా 2019 నుంచి 2025 మార్చి వరకు ఇవ్వలేదని,ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.వారికి ఉన్న ఏకైక ఆర్థిక ఆధారం సి.ఎం.పి.ఎఫ్ అని, ఏదైనా అవసరం పడితే పనికి వచ్చే ఆర్థిక ఆధారం కనుక వారికి వెంటనే సి.ఎం.పి.ఎఫ్ స్లిప్ లు వెంటనే ఇవ్వాలని ఆయన కోరారు.అదేవిధంగా యాజమాన్యం ప్రకటించిన ఈఎస్ఐ ఆసుపత్రి బుక్కులు ఇవ్వాలని,అదే విధంగా 40 లక్షల ప్రమాద బీమా కూడా ఇవ్వాలని,మైన్స్ యాక్ట్ ప్రకారం లీవులు, పండుగ సెలవులు,జాతీయ సెలవులు ఇవ్వాలని.బోనస్ కూడా ఇవ్వాలని,ప్రతి నెల జీతం చిట్టీ లు ఇవ్వాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని తదితర సమస్యలపై సంబంధిత సెక్యూరిటీ గార్డ్ ల కాంట్రాక్టర్ తో మాట్లాడి సెక్యూరిటీ గార్డులకు రావలసిన సదుపాయాలను తమరి సమక్షంలో అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జనరల్ మేనేజర్ ను కోరడం జరిగిందని ఆయన తెలిపారు.ఇంకా ఈ కార్యక్రమంలో.. ఏఐటియుసి ఆర్జీ వన్ డిపార్ట్మెంట్ ల ఇంచార్జీ సయ్యద్ సోహెల్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సబ్జెక్ట్స్ ప్రమోషన్లలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు పరచాలి

**- గద్వాల కృష్ణ మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షులు**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 08 (నిజం చెపుతాం)ఎస్సీ మరియు జి.హెచ్.ఎం ప్రమోషన్ లో ఎస్సీలకు అడక్వేసి తొలగించాలి.అన్ని సబ్జెక్ట్స్ ప్రమోషన్లలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు పరచాలని,కే .లింగయ్య అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కి వినతి.నేడు (08/08/2025) హైదరాబాద్ లోని డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆఫీసులో గౌరవనీయులు కె. లింగయ్య అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ గారిని మాదిగ ఉద్యోగుల సంఘం మరియు ధర్మ టీచర్స్ యూనియన్ %ఒ%బేడ బుడగ జంగం హక్కుల ఉద్యోగులు గద్వాల కృష్ణ,మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం సమర్పిస్తూ,ప్రస్తుతము రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సే మరియు జి. హెచ్.ఎం.ప్రమోషన్లు కల్పిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీలకు ప్రమోషన్లు కల్పించే విషయంలో జీవో ఎమ్మెస్ నెంబర్ 2 ప్రకారము అడక్వేసి అనే విధానం ద్వారా ఎస్సీలకు రావలసిన ప్రమోషన్లు నిరాకరిస్తూ, ప్రమోషన్లు కల్పించకపోవడాన్ని,నిరసిస్తూ జిఓ ఎంఎస్ నెంబర్ రెండును తక్షణమే రద్దు చేయాలని,అదేవిధంగా ప్రమోషన్ లో 33% రిజర్వేషన్లు మహిళలకు కల్పించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ప్రమోషన్లలో జనరల్ కేటగిరి కింద సెలెక్ట్ చేసిన ఎస్సీల లిస్టు,ఎస్సీ రిజర్వేషన్ల ద్వారా సెలెక్ట్ అయిన ఎస్సీల లిస్టు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో గగనం శ్రీనివాసులు, ఆది వెంకట్, ఎస్ వెంకటస్వామి బంకలి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందే సూచనలు

మహబూబాబాద్, క్రైమ్ రిపోర్టర్,ఆగస్టు, 08 (నిజం చెప్తాం న్యూస్)మహబూబాబాద్ టౌన్ పిఎస్ పరిధి శుక్రవారం ఎస్పీ సుదీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశానుసారంగా, మహబూబాబాద్ సబ్ డివిజన్ అధికారి శ్రీ తిరుపతిరావు ఆధ్వర్యంలో రక్షాబంధన్ మరియు ఆగస్టు-15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ పట్టణంలోని రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్టాండ్, మదర్ థెరిస్సా సెంటర్, శ్రీనివాస సెంటర్, నెహ్రూ సెంటర్ మరియు ఇతర రద్దీగల ప్రాంతాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మహబూబాబాద్ టౌన్ పోలీసులు మరియు జిల్లా బాంబ్ స్క్వాడ్, డాగ్ టీం లతో కలిసి విస్తృత తనిఖీలు చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ సీఐ పి. సర్వయ్య మరియు సై ఐ లు టీ. ప్రశాంత్, కే.శివ, టి.అశోక్, బీ. మౌనిక, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది కె.అంజయ్య, జి.అశోక్, డాగ్ హ్యాండ్లర్ కె.యాకయ్య మరియు ఇంటర్ సెప్టర్ సిబ్బంది పాల్గొన్నారు.



# విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



తొర్రూరు ఆగస్టు 08(నిజం చెప్పుతాం) విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘంజిల్లా అధ్యక్షులు మైన నాగయ్య తెలిపారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలోని లయన్స్ క్లబ్ భవనంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మైన నాగయ్య మాట్లాడుతూ ....విశ్రాంత ఉద్యోగులకు ఆరోగ్యకార్డుపై అన్ని కార్పొరేట్, వైద్యశాలలో ఉచిత వైద్య సదుపా యం కల్పించాలని, ఆర్టీసీ బస్సుల్లో సీనియర్ సిటిజన్లకు 50 శాతం రాయితీ కల్పించాలని, ప్రతీ నెలా 1వ తేదీన పింఛన బ్యాంక్ ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారుపెండింగ్ డి ఏ లను విడుదల చేయాలని, పిఆర్సి అమలు చేయాలని, కాంట్రిబ్యూషన్ ఈ హెచ్ ఎస్ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు. నూతన కమిటీ ఎన్నిక..2025%-%28 సంవత్సరాలకు గాను నూతన కమిటీని ప్రకటించారు. మండల అధ్యక్షునిగా ఇట్టే సోమిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎండి యాకూబ్, కోశాధికారిగా డి వీరభద్రయ్య, అసోసియేటెడ్ అధ్యక్షునిగా మన్నూరు కోటయ్య, ఉపాధ్యక్షులుగా పి.వినోద్గారెడ్డి, మహిళా విభాగం ఉపాధ్యక్షురాలుగా పద్మ, సంయుక్త కార్యదర్శిగా బీ. బాలాజీ, కార్యనిర్వాహక కార్యదర్శిగా చెన్నోజు విజయ్ కుమార్, ప్రచార కార్యదర్శిగా వెంకటనారాయణ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వలబోజు సోమయ్య, ఎన్నికల అధికారులు అక్కెర మోహన్ రావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ పున ప్రతిష్ట ఉత్సవంలో పాల్గొన్న ఏనుగు సుదర్శన్ రెడ్డి,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఆగస్టు 9 (నిజం చెపుతాం) పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని పర్వతాపూర్ గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయ పునఃప్రతిష్టా మహోత్సవాలు అత్యంత వైభవంగా,భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తున్న ఈ పునఃప్రతిష్టా మహోత్సవాలకు మేడ్చల్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారుఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పవన్ రెడ్డి, బీజేపీ పీర్జాదిగూడ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి బిజెపి నాయకులు ,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.



# తొర్రూర్ పట్టణ మహిళలు వరలక్ష్మీ వ్రతం పూజలు

తొర్రూరు ఆగస్టు 08(నిజం చెప్పుతాం) తొర్రూరు పట్టణంలోని మహిళలు శ్రావణమాసంలోని శుక్లపక్షం పౌర్ణమి ముందు వచ్చే శు క్రవారం రోజున వరలక్ష్మి వ్రతను ఆచరిస్తారు ముఖ్యంగా దక్షిణ భారతదేశంలోని తెలంగాణ ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఈ వ్రతాన్ని చేసుకుంటారు వరలక్ష్మీ వ్రతం ఆచరించటం వలన ఇంట్లో ఆనందం శ్రేయస్సు సంపద వైభవం సమృద్ధిగా ఉంటాయని నమ్మకం అలాగే పేదరికం బాధలు తొలగిపోతాయని నమ్మకం ఈరోజున వివాహమైన స్త్రీలు ఉపవాసం ఉంటూ వరాలించే వరలక్ష్మి తల్లి నీ ఎంతో నిష్ట తో పూజించుకుంటారు

# ఉప్పల్ డివిజన్లో ముప్పు ప్రాంతాలలో పర్యటించిన బిజెపి డివిజన్ అధ్యక్షులు మార్నేని ఫణిందర్ టీం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 9 (నిజం చెబుతాం)తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు ఆదేశాల మేరకు మేడ్చల్ జిల్లా ఇన్చార్జి మల్లారెడ్డి సూచన మేరకు శుక్రవారం ఉప్పల్ డివిజన్లోని పలు ముంపు ప్రాంతాలు పర్యటించడం జరిగింది ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు మారినేని ఫణింద్ర మాట్లాడుతూ హైదరాబాద్లో వర్షం పడితే చాలు రోడ్లను వరద ముంచెత్తుతుంది నిన్న సాయంత్రం నుంచి రాత్రి వరకు కుండపోత వర్షం పడడంతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు రోడ్లపై ట్రాఫిక్ జామ్ వాహనాలు గంటలకు వచ్చి నిలిచిపోయాయి ఈ నేపథ్యంలో వర్షం వరద సమయంలో ఏదైనా సహాయం అవసరమైతే సంప్రదించాలని సూచిస్తూ అధికారులు ఎమర్జెన్సీ హెల్ప్ లైన్ నెంబర్ను ప్రకటించారు ఉప్పల్ డివిజన్లోని పలు ముంపు ప్రాంతాలు కావేరి నగర్, సౌత్ స్వరూప్ నగర్ కాలనీ, మల్లికార్జు నగర్ కాలనీ, శ్రీనగర్ కాలనీ అలాగే ఉప్పల్ డివిజన్ నుండి చిలక నగర్ వెళ్లే రహదారి పర్యటించడం జరిగింది కాలనీ వాసులకి అక్కడ ఉన్న కొంతమంది యువకులకు హెల్ప్ లైన్ నెంబర్లు ఇస్తూ అలానే ఒకవేళ హెల్ప్ లైన్ నెంబర్ గనుక పని చేయని పక్షంలో ఖచ్చితంగా ఉప్పల్ డివిజన్ బిజెపి ఆర్మీ మీ తోడు ఉంటుందని చెప్పి డివిజన్ సంబంధించిన బిజెపి నాయకుల ఫోన్ నెంబర్లు ఇచ్చి వారికి భరోసా కల్పించడం డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విఠల్ రావు ముదిరాజ్ ఉపాధ్యక్షురాలు నామ అనిత, బిజెపి సీనియర్ నాయకులు జూలూరి శ్రీధర్ గుప్తా తాళ్ల శ్రీనివాస్ గౌడ్ పద్మ ఆడెపు రమేష్ కాలనీవాసులతో తదితరులు పాల్గొన్నారు.



# సోదర భావానికి ప్రతీక రక్షాబంధన్





తొర్రూరు ఆగస్టు 08(నిజం చెప్పుతాం) సోదర భావాన్ని రక్షాబంధన్ ఐలోపేతం చేస్తుందని సిద్ధార్థ హై స్కూల్ కరస్పాండెంట్ ముత్తినేని జయప్రకాష్ అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్ లో రాఖీ వేడుకలు నిర్వహించారు. మహిళా ఉ పాధ్యాయులు, విద్యార్థినులు రాఖీలు పట్టి సోదర భావాన్ని చాటారు.ఈ సందర్భంగా జయప్రకాష్ మాట్లాడుతూ....అక్కాచెల్లెళ్లకు అన్నదమ్ములు ఎల్లవేళలా అండగా ఉంటారనే భరోసా ఈ పర్వదినంలో కనిపిస్తుందని తెలిపారు. పది కాలాలపాటు నిలిచే ఈ బంధమే భారతీయ కుటుంబ వ్యవస్థకు పునాది అని తెలిపారు. పాఠశాల స్థాయి నుంచే సోదర భావం పెంపొందించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చందన స్కూల్లో రాఖీ పౌర్ణమి వేడుకలు

చౌటుప్పల్,ఆగస్టు8 (నిజం చెపుతాం):చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని స్థానిక చందన పాఠశాలలో "రాఖీ పౌర్ణమి"సందర్భంగా. సామూహిక రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి,బాలికలు బాలురకు రంగురంగుల రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించుకున్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపాల్ అవ్వారు రామేశ్వరి మాట్లాడుతూ.. అబ్బాయిలంతా ప్రతి బాలికను సొంత అక్కా చెల్లెలిగా భావించాలని, ప్రతీ ఒక్కరు అలా ఆలోచించ గలిగితే ఆడపిల్లలు అందరూ సురక్షితంగా ఉండగలరని,అన్న దమ్ములు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ ఈ రక్షను కడతారు.కాబట్టి దీన్ని రక్షా బంధన్ అని పిలుస్తారని తెలియ చేసారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు. కే.స్వప్న,పద్మ, జి.స్వప్న,అర్చన, జగదీశ్వరి,కవిత,దీప, లావణ్య,ఉష,తేజ , సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.





# బీహార్ లో ఓట్ల ఏరివేత ఒక అప్రజాస్వామిక చర్య

**- సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి యాకుబ్.**





తొర్రూరు ఆగస్టు 08 (నిజం చెప్పుతాం)బీహార్ రాష్ట్రంలో అక్రమంగా ఓట్ల వేరువేత కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టడం ఒక అప్రజాస్వామిక చర్య అని సిపిఎం పార్టీ తొర్రూర్ మండల కార్యదర్శి ఎండి యాకుబ్ అన్నారు. శుక్రవారం రోజు తొర్రూర్ మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బీహార్ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ కలిసి ఎన్నికల్లో గెలవడం కోసం అప్రజా స్వామిక చర్యకు పాల్పడడం ఎంతవరకు సమంజసమని వారు అన్నారు. ఈసీ కక్షపూరితంగా ముస్లింలను బెంగాలీలను ప్రతిపక్ష ఓటర్లను టార్గెట్ చేసుకొని 64 లక్షల ఓట్లను అక్రమంగా తీసివేయడాన్ని సిపిఎం పార్టీగా తీవ్రంగా ఖండిస్తున్నామని వారు ఈ సందర్భంగా అన్నారు. బీహార్ రాష్ట్ర పరిణామాలు దేశ ప్రజలందరినీ ఆందోళనకు గురి చేస్తుందని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం ఇలాంటి ఆ ప్రజాస్వామిక చర్యలను వెంటనే నిలిపివేయాలని లేకుంటే ప్రజలు ప్రజాస్వామిక వాదుల నుండి తీవ్ర వ్యతిరేకతను చూడాల్సి ఉంటుందని, వారు ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మార్కు సాంబయ్య, జమ్ముల శ్రీను, సీనియర్ నాయకులు తాళ్ల వెంకటేశ్వర్లు, దొమ్మటి సోమయ్య, గజ్జి రాములమ్మ, తిమ్మిడి రవి, ఏకాంతం, పల్లె వెంకటేశ్వర్లు, యాకన్న, నాగన్న, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ నేత అమరజీవి కామ్రేడ్ మాదన నారాయణ కు వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన నాయకులు

రామగుండం ఆగస్టు 8, (నిజం న్యూస్) సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమీషన్ మాజీ చైర్మన్ మరియు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి మాజీ ఉప ప్రధాన కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ మాదన నారాయణ ఐదవ వర్ధంతి సందర్భంగా శుక్రవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన సభలో ముందుగా నారాయణ చిత్ర పటానికి ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్,సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు లతో పాటు, పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు నారాయణ సిపిఐ, ఏఐటియుసి కి మరియు సింగరేణి కార్మిక వర్గానికి చేసిన సేవలను వారు కొనియాడారు.ఈ సందర్భంగా నాయకులు భాస్కర్ రావు భవన్ లో ఉన్న మీటింగ్ హాల్ కు కామ్రేడ్ మాదన నారాయణ హాల్ అని నామకరణం చేశారు. ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఉపాధ్యక్షులు సంకె అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ, ఏఐటియుసి ప్రజా సంఘాల నాయకులు మాదన మహేష్,రంగు ప్రసాద్,కన్నం లక్ష్మి నారాయణ,ఎస్ వెంకట్ రెడ్డి,గండి శ్రీను,సయ్యద్ సోహేల్,ఎం.ఎ.గౌస్, ఎజ్జ రాజయ్య తో పాటు,అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

